

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 26, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


రిమాండ్‌లో ఉన్న నిందితులను కోర్టు అనుమతి పొందిన తర్వాత తీసుకెళ్లి విచారించాల్సి ఉంటుంది.అయితే కోర్టు అనుమతితో తీసుకువెళ్తే నిజం చెప్పించలేమని భావించిన పోలీసులు బెయిల్ పై విడుదల అయ్యే వరకు వేచి చూసి అరెస్టు చేయాలని విఫలమైనట్లు సమాచారం..నేరాలలో ఆరితేరిన నిందితులు,ఖాకీల కళ్లుగప్పి జైలు నుంచి విడుదలైన వెంటనే పరారైనట్లు తెలుస్తోంది. అరెస్ట్ అయి జైల్లో ఉన్న నిందితులను నిబంధనలకు అనుగుణంగా తీసుకు వెళ్లాల్సిన పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం బెడిసి కొట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

# ఖాకీలకు మస్కా

## కళ్లుగప్పి పరారైన దొంగలు..?



2లో

## అధికారం అనేది ప్రజలకు సేవ చేయడం కోసమే..



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

అన్నదాతపై సర్కారు నిర్లక్ష్యం

ముగిసిన వరినాట్లు.. అప్పుల ఊబిలో రైతాంగం..

2లో



# రైతులపై ఏదీ క'రుణ'?

## రైతు భరోసాకు మంగళం

**ప్రభాతవార్త కోనరావుపేట :** కొనరావుపేట మండలంలో అన్ని గ్రామాలలో వరి పంట వేసి వరి పొలాలు ఏపుగా పెరుగుతున్నాయి. రబీ (యాసంగి సీజన్ సగం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికే వరి పొలాలు పూత దశకు చేరుకుంటున్నాయి. కానీ, అన్నదాతకు వెన్నుదన్నుగా నిలవాల్సిన రైతు భరోసా మాత్రం ఇంకా కాగితాలకే పరిమితమైంది. సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ఆచరణలో మాత్రం రైతులను నట్టేట ముంచింది. నాట్లు పూర్తయ్యి, ఎరువులు వేసే సమయం వచ్చినా పైసా విడదల చేయకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. గత యాసంగి, మొన్నటి వానాకాలం సీజన్లలోనూ వంట కాలం ముగిసే వరకూ సాయం అందించని సర్కారు, ఇప్పుడు అదే జాప్యం సంప్రదాయాన్ని కొనసాగిస్తుండటంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

## మెట్‌పల్లి - వేములవాడ

# బస్సు రూట్ ఆగింది..!

ఆర్టీసీ రీజియన్ నుంచి మంజూరు.. ఆపింది ఎవరు?

కోరుట్ల ఎమ్మెల్యే నా... జువ్వాడి నర్సిగరావా..?

ప్రజల్లో చర్చ మెట్‌పల్లి డివిజన్ ప్రజల కల నెరవేరేనా..?







2లో

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి డివిజన్ ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెట్‌పల్లి – వేములవాడ వయా ఆత్మకూరు బస్సు రూట్ మంజూరైనగాని బస్ రూట్ ప్రారంభం కాకుండా అనూహ్యంగా ఆగిపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఆర్టీసీ రీజియన్ స్థాయిలో ఈ రూట్‌కు మంజూరు లభించిందనే సమాచారం వెలువడగా, అమలులో మాత్రం ఆలస్యం జరుగుతోంది.మెట్‌పల్లి పట్టణం నుంచి వయా ఆత్మకూరు మీదుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం వరకు నేరుగా బస్సు సౌకర్యం ఉంటే భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతారని ప్రజలు భావిస్తున్నారు.

# రైతు భరోసాకు మంగళం...

### అన్నదాతపై సర్కారు నిర్లక్ష్యం

### ముగిసిన వరినాట్లు.. అప్పుల ఊబిలో రైతాంగం..

**ప్రభాతవార్త కోనరావుపేట** : కొనరావుపేట మండలంలో అన్ని గ్రామాలలో వరి పంట వేసి వరి పొలాలు ఏపుగా పెరుగుతున్నాయి. రబీ (యాసంగి సీజన్ సగం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికే వరి పొలాలు పూత దశకు చేరుకుంటున్నాయి. కానీ, అన్నదాతకు వెన్నుదన్నుగా నిలవాల్సిన ఖిరైతు భరోసాఖి మాత్రం ఇంకా కాగితాలకే పరిమితమైంది. సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ఆచరణలో మాత్రం రైతులను నట్టేట ముంచింది. నాట్లు పూర్తయ్యి, ఎరువులు వేసే సమయం వచ్చినా పైసా విడదల చేయకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించక తప్పడం లేదు. గత యాసంగి, మొన్నటి వానాకాలం సీజన్లలోనూ వంట కాలం ముగిసే వరకూ సాయం అందించని సర్కారు, ఇప్పుడు అదే ఖిజాప్యంఖి సంప్రదాయాన్ని కొనసాగిస్తుండటంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందికోనరావుపేట మండలంలో వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈ యాసంగిలో 26000 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న సాగు కావాల్సి ఉంది. ఇప్పటికే రైతులు 24000వేల ఎకరాల్లో వరీ నాట్లు పూర్తి చేశారు. నెలాఖరుకల్లా సాగు ప్రక్రియ వంద శాతం పూర్తి అయిందని అధికారులు చెబుతున్నారు. పంటలు ఏపుగా పెరుగుతున్నా, పెట్టుబడి కోసం రైతులజేబులు మాత్రం ఖాళీగా ఉన్నాయి. ఎకరాకు సుమారు 15 వేల రూపాయల వరకు ఇప్పటికే ఖర్చు చేసిన రైతులు, ప్రభుత్వం ఇచ్చే 6 వేల రూపాయం సాయం కోసం కళ్ల కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.

### అప్పుల కుప్పలో అన్నదాత.. వడ్డీల వేట!

పెట్టుబడి సాయం సకాలంలోఅందకపోవడంతో మండల రైతాంగంపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. కేవలం వరి సాగు కోసమే జిల్లా రైతులు ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించారు. ఈ సొమ్మంతా సొంత నిధులు కావు అధిక శాతం వడ్డీలకు తెచ్చినవే. దుక్కి దున్నడం నుంచి నాట్లు చేయడం వరకు ప్రతి దశలోనూ నగదు అవసరం కావడంతో రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేశాడు. ప్రభుత్వం రైతు భరోసా సకాలంలో అందించి ఉంటే కనీసం ఎరువులు, విత్తనాలు ఖర్చులకైనా ఆసరా ఉండేదని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతనువుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎరువులకు డబ్బులు కొరత..

వరి నాట్లు వేసిన 15 రోజులకే యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు విస్మరణకు గురైన భరోసా.. గతమే మేలన్న రైతులు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖిరైతుబంధుఖి పథకం కింద సీజన్ ప్రారంభానికి ముందే నిధులు జమ అయ్యేవి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకం పేరు మార్చినంత వేగంగా, నిధుల విడుదలలో చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి గత యాసంగిలో మండలంలో 6.5 కోట్లు అందజేసినా.. అవి పంట చేతికి వచ్చే సమయంలో ఎవరికీ ప్రయోజ నం లేకుండా పోయింది.ఇవి కూడా అదే జాప్యం పునరావతం కావడంతో ప్రభుత్వం మాకు భరోసా ఇస్తుందా? లేక భారం పెంచుతుందా? అని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. పెట్టుబడులేక కొందరు రైతులు ఎరువులు సకాలంలో వేయలేకపోతున్నారు. దిగుబడిపై ప్రభావం పడుతుంది. కనీసం ఎరువుల కొనుగోలుకైనా ఈ నిధులు ఉపయోగపడతాయని ఆశించిన రైతులకు తెలంగాణాలోనే అత్యధిక దిగుబడులు సాధిస్తూ ధాన్యాగారంగా వెలుగొందుతున్న రైతుల పట్లప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. వెంటనే రైతు భరోసా విధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఎరువులు కొనుగోలు కోసం ప్రత్యేక రాయితీలు లేదా తక్షణ ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. వచ్చే సీజన్ల నుంచైనా సాగు ప్రారంభానికి ముంచే నిధులు విడుదల చేసేలా శాశ్వత కార్యాచరణ రూపొందించాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, అన్నదాతల ఆవేదనను ఆలకించకపోతే ఆందోళనలు ఉధతం చేస్తామని జిల్లా రైతాంగం హెచ్చరిస్తోంది. సాగు చివరి దశకు వచ్చే వరకు ఆగకుండా, ఇప్పుడైనా నిధులు విడుదల చేసి రైతులను అదుకోవాలని సర్కారును కోరుతున్నారూ భరోసాకు మంగళం..

### అధికారం అనేది

# ప్రజలకు సేవ చేయడం కోసమే..

### రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

**ధర్మపురి,ప్రభాతవార్త.** ప్రజా ప్రతినిధులు తమకున్న అధికారం ఇతరులపై ఆధిపత్యం చలాయించడం కోసం కాదని, ప్రజలకు సేవ చేయడం కోసమేనని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం పదవి బాధ్యతలను బుధవారం స్వీకరించగా,ఇట్టి కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సభలో మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పట్టణ ప్రజలు తమపై నమ్మకం ఉంచి ,15 వార్డు లకు గాను 15 చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని, అందుకు ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. నూతన పాలకవర్గం సభ్యులు పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం తమ పరిధిలో కృషి చేయాలని, తమ పరిధికి మించి సమస్యలు ఎదురైతే తనవంతుగా ఎల్లవేళలా సహకరిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య లేకుండా చూడాలని, రానున్న బ్రహ్మోత్సవాలను సైతం విజయవంతం చేయడానికి తమ వంతు సహకరించాలని సూచించారు. వచ్చే ఏడాది ధర్మపురి క్షేత్రంలో పుష్కరాలు నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించి నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరిగిందని, ముఖ్యమంత్రి సైతం నిధుల మంజూరి విషయంలో సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలుపొంది,మంత్రిని అయ్యానని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని, భవిష్యత్తులో ధర్మపురిలోనే ఇల్లు నిర్మించుకొని, ఓటు హక్కు సైతం ఇక్కడే నమోదు చేయించుకుంటానని అన్నారు. అలాగే నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మీ మాట్లాడుతూ అందరి ఆశీస్సులతో చైర్ పర్సన్‌గా ధర్మపురి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందని, పట్టణ ప్రజలకు గుర్తుండిపోయేలా మంత్రి సహకారం, తమ పాలకవర్గంతో కలిసి అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనప కలెక్టర్ రాజా గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆగిన మెట్‌పల్లి - వేములవాడ బస్సు రూట్

### ఆర్టీసీ రీజియన్ నుంచి మంజూరు.. ఆపింది ఎవరు?

### కోరుట్ల ఎమ్మెల్యే నా... జువ్వాడి నర్సిగరావా..?

### ప్రజల్లో చర్చ మెట్‌పల్లి డివిజన్ ప్రజల కల నెరవేరేనా..?

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి డివిజన్ ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెట్‌పల్లి - వేములవాడ వయా ఆత్మకూరు బస్సు రూట్ మంజూరైనగాని బస్ రూట్ ప్రారంభం కాకుండా అనూహ్యంగా ఆగిపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఆర్టీసీ రీజియన్ స్థాయిలో ఈ రూట్‌కు మంజూరు లభించిందనే సమాచారం వెలువడగా, అమలులో మాత్రం ఆలస్యం జరుగుతోంది.మెట్‌పల్లి పట్టణం నుంచి వయా ఆత్మకూరు మీదుగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం వరకు నేరుగా బస్సు సౌకర్యం ఉంటే భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందుతారని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా పండుగలు, సోమవారాలు, ప్రత్యేక దర్శనాల సమయంలో ఈ రూట్ అత్యంత అవసరమని స్థానికులు చెబుతున్నారు.అయితే, రీజియన్ స్థాయిలో మంజూరు అయిన రూట్ అమలులోకి రాకపోవడానికి రాజకీయ అడ్డంకులే కారణమా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రాజకీయ నాయకుల జోక్యం వల్లే ఈ రూట్ ఆగిపోయిందా..? అనే చర్చ ప్రజలలో వినిపిస్తోంది. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.

### ప్రజల వాదన ఏమిటంటే

ఈ రూట్ అమలైతే మెట్ పల్లి బస్టాండ్ నుండి నేరుగా వేములవాడకు మెట్ పల్లి డివిజన్ లోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని దూరం కూడా తగ్గుతుంది. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి, ఏరుగట్ల, మోర్తాడ్, భీంగల్ మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. అలాగే నిర్మల్ జిల్లా ఖానాపూర్, మామడ, లక్ష్మణ చందా, సోన్ మండలాల ప్రజలకు రవాణా దూరం తగ్గుతుంది. మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, రామలక్కపేట్, ఆత్మనగర్, ఆత్మకూరు గ్రామాల ప్రజలకు రవాణా దూరం తగ్గి సౌకర్యంగా ఉంటుంది. అలాగే కథలాపూర్ మండలంలోని ఊట్ పల్లి, భూషణ్ రావ్ పేట, పెగ్గర్ల, చింతకుంట గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది. దేవస్థానానికి వెళ్లే భక్తులకు సౌకర్యం ఉంటుంది. ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. ఇక రాజకీయ వర్గాలు, మండల సర్పంచులు మాత్రం"రూట్ అనుమతి వచ్చినా, రాజకీయ ఆధిపత్య పోరు కారణాల వల్ల ఆలస్యం కావచ్చు" అని అంటున్నాయి.

### డీఎం కు విన్నవించిన మండల సర్పంచులు

మెట్ పల్లి వేములవాడ వయా ఆత్మకూరు బస్సు రూటును ప్రారంభించాలని నూతనంగా సర్పంచులుగా ఎన్నికైన మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, రామ లచ్చపేట్, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటి మీద తండా గ్రామాల సర్పంచులు మెట్ పల్లి డిపో మేనేజర్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు. అయినా గాని ఆర్టీసీ అధికారులు ఈ బస్సు రూట్ ను ప్రారంభించలేకపోతున్నారు ఎందుకు అర్థం కావడం లేదని మండల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండే బస్సు రూటును రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం బలి చేయడం తగదని ఓ సర్పంచ్ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, స్పష్టత ఇవ్వాలని మెట్‌పల్లి మండలం ప్రజలు కోరుతున్నారు. మెట్‌పల్లి - వేములవాడ వయా ఆత్మకూరు బస్సు రూట్ మళ్లీ ప్రారంభమై ప్రజల కల నెరవేరుతుందా..? లేదా రాజకీయ చర్చలకే పరిమితమ వుతుందా..? అన్నది వేచి చూడాల్సిందే.!



# ఖాకీలకు మస్కా..!

### కళ్లుగప్పి పరారైన దొంగలు..?

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** రిమాండ్‌లో ఉన్న నిందితులను కోర్టు అనుమతి పొందిన తర్వాత తీసుకెళ్లి విచారించాల్సి ఉంటుంది.అయితే కోర్టు అనుమతితో తీసుకువెళ్తే నిజం చెప్పించలేమని భావించిన పోలీసులు బెయిల్ పై విడుదల అయ్యే వరకు వేచి చూసి అరెస్టు చేయాలని విఫలమైనట్లు సమాచారం..నేరాలలో ఆరితేరిన నిందితులు,ఖాకీల కళ్లుగప్పి జైలు నుంచి విడుదలైన వెంటనే పరారైనట్లు తెలుస్తోంది. అరెస్ట్ అయి జైల్లో ఉన్న నిందితులను నిబంధనలకు అనుగుణంగా తీసుకు వెళ్లాల్సిన పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం బెడిసి కొట్టిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విడుదలైన కొద్దిసేపటికే: జిల్లాలో పలు నేరాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు గతంలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.సదరు ముఠా పలు జిల్లాల్లో చోరీలకు పాల్పడడంతో చాలా కేసులు పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తోంది.కమిషనరేట్ పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లిన ముఠా సభ్యులు బెయిల్ పై బయటికి విడుదల అయినట్టు సమాచారం.జైలు నుంచి బయటికి వచ్చిన వెంటనే పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన నిందితులు పరారయ్యారని తెలుస్తుంది. నిబంధనలను కాదని: నిబంధనల మేరకు ఏదైనా ఒక కేసులో అరెస్టై జైల్లో ఉన్న నిందితులపై మరిన్ని కేసులు ఉన్నట్లయితే సంబంధిత పోలీసులు కోర్టులో పిటి వారంట్ దాఖలు చేసి విచారణ నిమిత్తం తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే కోర్టు అనుమతితో తీసుకువెళ్తే తమదైన శైలిలో విచారించడం సాధ్యం కాదని బావించే కొందరు పోలీసులు,నిందితులు బయటికి వచ్చేదాకా వేచి చూసి అదుపులోకి తీసుకోవడం చాలాకాలంగా జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇదే తరహాలో విడుదలైన నిందితులను వారి వద్ద పెండింగ్లో ఉన్న కేసుల్లో విచారించేందుకు ఇతర జిల్లాకి చెందిన పోలీసులు కరీంనగర్ కు చేరుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. బెయిల్ పొందిన ఆ ముగ్గురు నిందితులు బయటికి రాగానే అప్పటికే వారి కోసం వేచి చూస్తున్న మఫ్టీలో ఉన్న పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా, వారి రాకను గమనించిన నిందితులు పరుగులంకించుకున్నారని తెలుస్తుంది. రహదారి వెంట వెళ్తే వెంబడిస్తారని భావించి పక్కనే ఉన్న పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోకి దూరి అందులో నుండి మరో మార్గం ద్వారా బయటపడినట్లు సమాచారం. స్థానిక పోలీసులకు సమాచారం లేకుండా వచ్చిన ఆ పోలీసులు నిందితులు తప్పించుకున్న మార్గాన్ని అనుసరించలేక ఎక్కడ దొరికిపోతామేమోనని పలాయనం చిత్తగించినట్లు వినికిడి. ఏది ఏమైనాప్పటికీ నిబంధనల మేరకు నిందితులను అదుపులోకి తీసుకోవాల్సిన పోలీసులు తమదైన పద్ధతిలో పట్టుకుందామని ప్రయత్నించి విఫలమైనట్లు విశ్వసనీయ సమాచారం. ప్రయత్నం విఫలం కావడంతో విషయం బయటికి వెళ్లకుండా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది..



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెండ్ల లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ తొగరు శ్రీనివాస్ పాల్గొని, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్లె కనకయ్య యాదవ్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కొండపల్లి కృష్ణమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ మద్దెల స్వామి, వార్డు సభ్యులు కల్లెపెల్లి స్వామి, కల్లెపెల్లి పోశాలు, బిఆర్ఎస్ నాయకులు నల్లల నరేష్, గుండు చంద్రమోళి, కొండపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

పెద్దపల్లి రూరల్ , ప్రభాతవార్త:



మండలంలోని బ్రాహ్మణపల్లిలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. రామగుండం సిపి ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో షి టీమ్ మెంబర్ స్నేహలత వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్, ..సైబర్ క్రైమ్స్ పై అవగాహనా కల్పించారు . ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని చెప్పారు .ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మోనిక, సురేష్ , బ్రాహ్మణపల్లి సర్పంచ్ రోజా రాణి, కాపులపల్లి పంచాయతీ సెక్రటరీ అంజత్ పాషా , తురకల మద్దికుంట పంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ వార్డుసభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక సాధికారత వైపు అడుగులు వేయాలి

## సర్పంచ్ మంథని చంటి

రామగిరి ప్రభాతవార్త:

మహిళలు ఇంటి వద్ద ఉండి ఆర్థిక సాధికారతవైపు అడుగులు వేయాలని బేగంపేట్ సర్పంచ్ మంథని చంటి అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ర్యాంప్ ప్రాజెక్టు కింద అలీఫ్ మహిళా శక్తి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామని నిర్వాహకులు



తెలిపారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ సందేల రేణుకాకుమార్, వార్డు సభ్యులు చొప్పరి సంజీవ్ ,గోగుల సౌందర్య కొత్తూరు వాణి, వివోలు రేణుక, శ్యామల, సిసి శంకర్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ రవాణా ట్రాక్టర్ బోల్తా..యువకుడు మృతి

## వీధిన పడ్డ కుటుంబం

వెల్గటూర్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో మట్టి అక్రమ రవాణా విచ్చలవిడిగా చెలరేగి పోతున్నారు. చివరికి ఓ యువకుడి ప్రాణాలను బలి తీసుకుంది. ఈ ఘటన స్థంభంపల్లిలో చోటు చేసుకుంది లవంగం రాజేష్ ట్రాక్టర్‌పై ఆవునూరి రమేష్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాక్టర్లు మట్టిని నింపుకొని గ్రామానికి వెళుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది ఈ ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. అది గమనించిన ఓనర్ ప్రమాద స్థలానికి చేరుకొని వెల్గటూర్‌లోని ఆర్ఎంపీ డాక్టర్ వద్ద ప్రథమ చికిత్స చేయించి అతనిని ఇంటి వద్ద వదిలి వెళ్లారు , రమేష్ మద్యం సేవించాడని ఏమీ తినలేదని కుటుంబ సభ్యులకు అబద్ధాలు చెప్పారు. రాత్రి కావడంతో అతనికి చాతిలో నొప్పి రావడంతో వెంటనే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు ,ట్రాక్టర్ ఓనర్ నిర్లక్ష్యంతోనే రమేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు, తమ కుటుంబం వీధిన పడ్డామని మృతుని తల్లి భార్య పిల్లలు బోరుణ విలపించారు, మృతదేహంతో రాస్తారోకో తమది నిరుపేద కుటుంబమని కుటుంబాన్ని పోషించేవాడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో మా కుటుంబం వీధిన పడింది రమేష్ కుటుంబ సభ్యులు





తమకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని రహదారిపై కొత్తపల్లి వద్ద రాస్తారోకో చేశారు, ఇరువైపులా వాహనాలు కొద్దిసేపు నిలిచాయి స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ జోక్యం చేసుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు, గ్రామ పెద్ద మనుషులతో చర్చించి ఐదు లక్షలు ఆర్థిక సహాయం ట్రాక్టర్ ఓనర్ ఒప్పుకున్నట్లు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం ,

# నేరాలు-దారుణాలు

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో వ్యక్తి ఆత్మహత్య

మల్యాల /ప్రభాతవార్త:



జాబితాపూర్ గ్రామానికి చెందిన వల్లపు మహేష్ (38) అప్పులు బాధలతోపాటు, ఇంట్లో గొడవల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై ఈనెల 24న సాయంత్రం ఎవరికి చెప్పకుండా వెళ్లి తనకు కేటాయించిన మల్యాల మండలం పరిధిలోని నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ గదిలోని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు, మృతుని తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## ఎస్సారెస్పీ కెనాల్‌లో గుర్తు తెలియని శవం లభ్యం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్ద కురుమ పల్లి గ్రామ శివారు లో గల జంగముని కుంట ప్రక్కన ఎస్సారెస్పీ కెనాల్ లో బుధవారం గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైందని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు. వయసు సుమారు 4050 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు, డెడ్ బాడీ గుర్తు తెలియని విధంగా ఉబ్బి ఉంది అని తెలిపారు, తలపై తెల్ల వెంట్రుకలు, ఒంటిపై గ్రీన్ కలర్ గీతలు గల షర్ట్ ఒకటి, ఎరుపు రంగు టీ షర్ట్ మరొకటి, లైట్ క్రీం కలర్ ఆఫ్ టీ షర్ట్ ఇలా మూడు షర్టులు ధరించి ఉన్నాడని తెలిపారు. మూడు పాంట్స్ ధరించి వున్నాడు అందులో ఒకటి జీన్స్ షార్ట్ నెక్కర్, నలుపు రంగు ప్యాంటు మరొకటి లోయర్ ధరించి వున్నాడు. నడుముకు వివిధ రకాల తాడులు ధరించి ఉన్నాడు. ఇతని వేషధారణ బట్టి మతిస్థిమితం లేకుండా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయంపై గ్రామ పాలనా అధికారి రమేష్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.

## గుండె పోటుతో రైతు మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;



వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గయ్య పల్లి గ్రామానికి చెందిన గుజ్జ గోపాలరావు (45) అనే రైతు తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పొలంలో నీటినీ పరిశీలిస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

## ప్రైవేట్ స్కూల్ టాటా ఏస్ వాహనం బోల్తా

ఇద్దరు విద్యార్థులకు గాయాలు

మల్లాపూర్,ప్రభాతవార్త:



ప్రైవేటు స్కూల్ టాటా ఏస్ వాహనం బోల్తా పడిన సంఘటన జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూలుకు పలు గ్రామాల నుండి రోజు మాదిరిగానే విద్యార్థులను చేరవేస్తుండగా.. వాల్గొండ నుండి మల్లాపూర్ కి విద్యార్థులను తీసుకెళ్తుండగా.. మల్లాపూర్ గ్రామ శివారులో మోడల్ స్కూల్ రోడ్డు దగ్గర టాటా ఏస్ వాహనం అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఆసమయంలో సుమారుగా పదిమంది విద్యార్థులకు గాయాలు కాగా వెంటనే మల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొన్న స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని, విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని, అవసరమైతే పెద్ద ఆసుపత్రికి తరలించాలని వైద్యులను కోరారు.

# పేదల సొంతింటి కల సాకారం

**విలయతాబాద్‌లో ఇందిరమ్మ**

**ఇళ్ల గృహప్రవేశం**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ముఖ్య అతిథిగా హాజరు**

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి మండలం విలయతాబాద్ గ్రామంలో పేదల సొంతింటి కలను నిజం చేసే దిశగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త ఇళ్లలో



అడుగుపెట్టిన కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబం గౌరవప్రదమైన నివాసంలో జీవించాలని ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకుడు రాజా గౌడ్ ఆర్థిక సహాయంమండల పరిధిలో ఇళ్లు త్వరగా నిర్మించుకుంటే తన వంతు సహకారం అందిస్తానని గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజా గౌడ్ లబ్ధిదారులకు రూ.30,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన చర్యను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. పేదల సొంతింటి కల సాకారం అవుతుండటంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

## జవహర్ నవోదయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత**

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్లలో ప్రతిపాదించిన జవహర్ నవోదయ విద్యాలయ కొరకు స్థలంను జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్. లత పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయం నిర్మాణానికి అనుకూలంగా గుర్తించిన స్థలాన్ని సవివరంగా పరిశీలించారు. భూమి విస్తీర్ణం, సరిహద్దులు, రహదారులు, మౌలిక సదుపాయాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పించే విధంగా స్థలం ఎంపిక కావాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఎలాంటి వివాదాలు లేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. తాగునీరు, విద్యుత్, రహదారి సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుతో ప్రాంతీయ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, డిప్యూటీ తహసీల్దార్ ఫరూక్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ ప్రాజెక్టు వద్ద అక్రమ ఇసుక తరలింపు అడ్డగింత

**మూడు ట్రాక్టర్ల పట్టివేత**

**కఠిన చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**భీమారం, ప్రభాతవార్త:**




భీమారం మండలంలోని రంగాపూర్ ప్రాజెక్టు పరిసరాల్లో అక్రమంగా ఇసుక తవ్వి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం రోజున అధికారులు పట్టుకున్నారు. భీమారం గ్రామస్తుల సమాచారం మేరకు ఇరిగేషన్ శాఖ ఏఈ శ్రీనివాస్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని, ప్రాజెక్టు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని సేఫ్ కస్టడీలో ఉంచి మేడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తిగా ఉన్న ప్రాజెక్టులు, చెరువులు, వాగుల నుంచి అనుమతి లేకుండా ఇసుక తవ్వడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేములవాడ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ టి. ప్రశాంత్ కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించే చర్యలు క్రిమినల్ నేరమని స్పష్టం చేశారు. చెరువులు, వాగులలో అక్రమంగా ఇసుక తీసి పర్యావరణానికి, నీటిసంరక్షణకు భంగం కలిగిస్తే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టు ప్రాంతాల్లో ఇటువంటి అక్రమ తవ్వకాలు భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం చూపడంతో పాటు సాగునీటి వనరులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే సంబంధిత శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# విలేకరిపై ఫోన్ బెదిరింపులు

**- పత్రికా స్వేచ్ఛపై మచ్చగా**

**ఘటచట్టపరమైన చర్యలకు**

**మేడిపల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ డిమాండ్**

**మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో ఉన్న పత్రికా విలేకరిపై ఫోన్ ద్వారా అసభ్య పదజాలంతో దూషించి, బెదిరింపులకు పాల్పడిన ఘటన స్థానిక పాత్రికేయులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు జరగడం పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అన్నారు. భీమారం మండలానికి చెందిన వార్త దినపత్రిక విలేకరి అందే అశోక్ తన విధి నిర్వహణలో భాగంగా స్థానిక సమస్యలు, ప్రజా ప్రయోజన అంశాలను



సేకరించి ప్రచురిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మన్నెగూడెం గ్రామానికి చెందిన శంభోజి మహేందర్ ప్రస్తుతం విదేశాలలో నివసిస్తూ తనకు సంబంధించిన వార్త ప్రచురితం కాలేదనే ఆగ్రహంతో జనవరి 15న అశోక్‌కు ఫోన్ చేసి తీవ్ర అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేశామన్నారు.

**పోలీసులకు ఫిర్యాదు**

ఈ ఘటనపై ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి గారికి ఫిర్యాదు అందజేశారు. విలేకరులు స్వేచ్ఛాయుత వాతా వరణంలో తమ విధులు నిర్వర్తించే ందుకు భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ ఘటనపై విచారణ జరిపి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలలో ఉన్న వ్యక్తిపై చట్టబద్ధమైన మార్గాల్లో చర్యలు చేపట్టే అవకాశాలపై కూడా పరిశీలిస్తామని వెల్లడించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్థంభమని, దాని స్వతంత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు.




## ఎన్నికల హామీ నెరవేర్చిన కౌన్సిలర్

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణం లోని 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మి ్మ నారాయణ తమ వార్డు లో జరిగిన వేముల మహేష్ సరిత కూతురి వివాహ వేడుకలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించి మేన మామ కట్నంగా రూ. 5వేల 16 అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గణేష్, సాయికృష్ణ, అనీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**సమయానికి సెంటర్కు**

**రాకపోవడంతో వెనుదిరిగిన ఇద్దరు విద్యార్థులు**

**కోరుట్ల, ప్రభాతవార్త :**





రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహిస్తు న్న ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమ య్యాయి. కోరుట్ల పట్టణంలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయగా మొత్తం 1321 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 50 మంది విద్యార్థులు ఆబ్సెంట్ కావడంతో 1271 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. కోరుట్ల పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల వద్ద పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థి రెహాన్ జగిత్యాల నివాసుడు 16 మినిట్స్ ఆలస్యంగా, మహమ్మద్ తాజ్ 40 నిమిషాలు ఆలస్యంగా ఎగ్జామ్స్ సెంటర్కు రావడంతో వారిని ఎగ్జామ్ కు అనుమతించకపోవడంతో వెనుదిరిగారు.

## జిల్లా స్థాయి ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం

**కోరుట్ల ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని పియంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా జిల్లా స్థాయి ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం బుధవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచాలన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, నల్ల భూమయ్య మాట్లాడుతూ ఉర్దూ మీడియం విద్యార్థులు పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా, అలాగే అన్ని రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటేలా ఉపాధ్యాయులు వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అబ్దుల్ భారీ, ఉపాధ్యాయులు ఎండీ అబ్దుల్ రావూఫ్, లయీక్ , అజర్ అక్బర్, సలీం, సి.ఆర్.పి.లు మాన్విత, పి.గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి మృతి పై కొవ్వొత్తుల ర్యాలీ

దోషులను వెంటనే కఠినంగా శిక్షి ంచాలి

రజక సంఘం జిల్లా సమన్వయకర్త నాగేల్లి సాంబయ్య

**రామగిరి ప్రభాతవార్త:**

నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై రజక సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లికార్జున స్వామి దేవాలయం కళ్యాణోత్సవ దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబంపై జరిగిన దాడి, ముఖ్యంగా రెండు నెలల పసికందును అమానుషంగా హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనను ఖండిస్తూ, బుధవారం రామగిరి మండల కేంద్రంలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ చౌరస్తా వరకు పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ సూచన మేరకు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో సెంటర్ లో కొవ్వొత్తులతో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. పసిపాప చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం రజక సంఘం జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య,మాట్లాడుతూ,అమాయక శిశువు కుల వివక్షకు చెక్ పెట్టాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వంటి నినాదాలతో ప్రాంతం మారుమోగింది. సంఘటనపై తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే ఎస్సీ సంఘం నాయకుడు కనుకుంట్ల బానేష్ మాట్లాడుతూ, కులవివక్షతో రజక కుటుంబాలను గుడి ప్రాంగణం నుంచి బలవంతంగా బయటకు నెట్టి వేయడమే కాకుండా, పసికందుపై అమానుషంగా ప్రవర్తించి హత్య చేయడం మానవత్వానికి మచ్చ



అని మండిపడ్డారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి ఫాస్టాక్ కోర్టు ద్వారావేగంగా విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అగ్రకుల అహంకార దాడులు సమాజాన్ని విభజిస్తున్నాయి. ఇలాంటి దుర్మార్గ చర్యలకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మేదరవేన కుమార్ యాదవ్, చెలుకల జవహర్, నూనె రాజేశం, బత్తుల శంకర్, యాకూబ్, యాదగిరి ఓదెలు, కొండ సమ్మయ్య, శివ పటేల్, దేవ శ్రీనివాస్, బీసీ సంఘం మండల జనరల్ సెక్రెటరీ సీనియర్ జర్నలిస్ట్ రజక సంఘం సభ్యులు నల్లూరి లింగయ్య, బీసీ జేఏసీ నాయకురాల, పెద్దపల్లి రజకసంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, పెద్దపల్లి రజక విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, ధర్మల రాజయ్య, పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి బండి మొండయ్య, చెలికట్ల మల్లేష్, కొదురుపాక భీమయ్య, కొల్లూరి రాములు, ధర్మల శ్రీనివాస్, ధర్మల భూమయ్య, ముస్కె రాజు, రేగళ్ల రాజేశం, లక్ష్మణ్, బండి సాయి, దర్మల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

**జూలపల్లి,ప్రభాతవార్త:**

పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి,నాయకులకు మిఠాయి తినిపించి, దాసరి మనోహర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ



కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,సర్పంచులు సూర ప్రభుదాస్,మచ్చ యాదగిరి,నాంపెల్లి సంపత్ కుమార్,మెండ తిరుపతి,నాయకులు పొట్టాల మల్లేశం,లోక రవీందర్ రెడ్డి,తమ్మడవేణి మల్లేశం,పాటకుల అనిల్,లాల్ మహమ్మద్,గొడిసెల రవి,చిగురు రవీందర్ రెడ్డి,బాణాల కొంరయ్య, మేర శ్రీనివాస్,మహమ్మద్ అంకూస్,తాజోద్దిన్,మల్లెత్తుల నర్సయ్య,బండి రాజిరెడ్డి, వెంకటరమణ, మడ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నాం

# ప్లాస్టిక్ నిషేధం పై పోరాటం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాలని జగిత్యాల కు చెందిన న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉద్యమం చేస్తున్నారు. మధుసూదన్ రెడ్డికు 2025 మేలో క్యాన్సర్ వచ్చినట్లు నిర్ధారణ అయ్యింది. అప్పటి నుండి బసవ తారకం హాస్పిటల్ లో చికిత్స చేసుకుంటు క్యాన్సర్ గూర్చి పోరాటం చేస్తున్నారు. సింగల్ యూస్ నిషేధం గూర్చి ప్రధాన మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి,సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కు వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. అదేవిధంగా ఈ వ్యాధి బారిన ఇతరులు పడకుండా చర్యలు చేపట్టాలని, పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభం చేదారు. జగిత్యాల లోని విద్యాసంస్థలు, న్యాయవాదుల ద్వారా ఇప్పటికి పది వేల పోస్ట్ కార్డుల ద్వారా సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం మధుసూదన్ ఉద్యమం చేస్తున్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీ వలి కాలంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపిక కాబడ్డారు. వీరిలో ఒకరు సూరినేని హృతికేష్ అను విద్యార్థి కళా శాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువు తున్నాడు.ఎస్ జి ఎఫ్ అండర్ 17 కేటగిరిలో క్రికెట్ ఆటలో మంచి నైపుణ్యంతో ఆడి జిల్లా స్థాయిలో గెలిచి, త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. అలాగే రామ్ చరణ్ తేజ ఎంపీసీ ఫస్టియర్ చదువుతూ, రెజ్లింగ్ లో 54 57 క్యాటగిరిలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు ఈ ఇరు వురు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ డి. నాగభూషణం అధ్యాప కులు శ్రీహరి,స్వప్న,శ్రీనివాసు,విజయేందర్‌రావు అభినందించారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

కేంద్ర ప్రభుత్వం నియంత్రత్వ పోకడలకు అరెస్ట్‌లు నిదర్శనం

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి వినూత్న రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చీబ్ తో పాటు మరో 8 మంది యూత్ కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి వినూత్న రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వినూత్న రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు లేకుండా ఆంక్షలు, అరెస్ట్ లు చెయ్యడం విచారకరం అన్నారు.యువజన కాంగ్రెస్ నేతల అరెస్ట్ కేంద్ర ప్రభుత్వం నియంత్రత్వ ధోరణి నిదర్శనం అన్నారు. జాతి ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ వ్యవహరించిన తీరుపై యూత్ కాంగ్రెస్ పోరాట స్ఫూర్తి హర్షనీయం అన్నారు. యువత, ప్రజల పక్షాన ఉంటూ ప్రజాపోరాటాల్లో భాగస్వామ్యం అవుతామని, అరెస్ట్ లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోడీ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను విడనాడాలని వినూత్న రెడ్డి డిమాండ్ చేశారు.

# పల్లె ప్రకృతి వనంలో మోటర్ దొంగతనం

**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో విద్యుత్ మోటార్ ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు, పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీటిని పట్టేందుకు వెళ్లిన పంచాయతీ సిబ్బందికి మోటారు కనపడకపోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులకు సమాచారం అందించారు, విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సిబ్బంది పోలీస్ స్టేషన్ లో మోటర్ దొంగతనం అయినట్లు ఫిర్యాదు చేశారు.

# నిరుపేద మహిళ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని నాయక గూడెంలో ఎన్నారై సాయంతో ఓ నిరుపేద మహిళ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు.అనారోగ్యంతో భర్త మరణించగా, ముగ్గురు కూతుళ్ళతో కలిసి పూరి గుడిసెలో నివాసం ఉంటున్న సీపెల్లి జమున కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం ఓ ప్రవాస భారతీయుడు సహాయం అందించడానికి ముందుకు రాగా నూతన గృహ నిర్మాణం కోసం ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్థానికులతో కలిసి బుధవారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆస్ట్రేలియాలో ఉంటున్న జగిత్యాల కు చెందిన కోటగిరి రంజిత్, జమున కుటుంబ దీనస్థితిని తెలుసుకొని నూతన గృహం కోసం ఆర్థిక సాయం అందించడంతో నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూతన గృహ నిర్మాణం కోసం ప్రవాస భారతీయుడైన రంజిత్ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ ఎనగంటి జితేందర్, జగిత్యాల కు చెందిన సామాజిక సేవకుడు సామ ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డ్ సభ్యులు ప్రసాద్ మల్లేష్, స్థానిక నాయకులు జగిశెట్టి శ్రీనివాస్, సైండ్ల శ్రీనివాస్ సామాజిక కార్యకర్త ఆడేపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేయడానికి ఇంకా ఎవరైనా దాతలు సాయం చేయాలనుకుంటే జమున బ్యాంక్ ఖాతా అకౌంట్ నెంబర్. 79029446923 ఐఎఫ్ఎస్‌సి టీజీఆర్‌బి 0000087ద్వారా సహాయం చేయగలరు అని తెలిపారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి, పరీక్షల ఏర్పాట్లనుచీఫ్ సూపరింటెండెంట్ . జె.మోహన్ కుమార్ పర్యవేక్షించారు, కళాశాలలో బుధవారం నుండి మార్చి 13 వరకు పరీక్షలు నిర్వహిం చనున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరములో 111 మందికి గాను 107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, నలుగురు గైర్హాజర్ అయినట్లు తెలిపారు, ద్వితీయ సంవత్సరము విద్యార్థులు 128 మంది పరీక్షలకు హాజరుకానున్నారు, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేశారు.సీసీ కెమెరాల నిఘాలో విద్యా ర్థులు పరీక్షలు రాశారు, పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు, విద్యార్థులకు వైద్య సదుపాయం, తాగునీరు, సౌకర్యాలు కల్పించారు.

# సైకిళ్ల పంపిణీ

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో సంజయ్ అన్న జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల కు గౌరవ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ అన్న గారు "మోడీ గిఫ్ట్" గా విద్యార్థులకు అందజేస్తున్న సైకిల్ పంపిణీ కార్యక్రమ నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ అభివృద్ధి కోసం అనునిత్యం తనదైన శైలిలో సంజయ్ కుమార్ గారు కష్టపడుతున్నారని ఇటీవల ఏరియా ఆసుపత్రికి రెండు కోట్ల రూపాయలు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ సర్పంచ్ జుట్టు నరేష్ వార్డ్ మెంబర్లు కొమ్ము రణధీర్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం ఎదురు గట్ల సర్పంచ్ కటారి సంధ్య తిరుపతి నమిలిగొండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి పరిసరాములు తోట శేఖర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉప్పుల గౌతమ్ బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్ జంగం నరేష్ ముఖ్య నాయకులు జంగం వంశీ సామోజి గౌతమ్ కొత్తపెల్లి గంగాధర్ ముడారపు మహేందర్ శ్రీ రామోజీ శివ స్వామినేని అరవింద్ కొత్తపెల్లి చారి నాగుల ప్రమోద్ కొత్త విక్రమ్ ఉప్పుల రఘు పాలకుర్తి వెంకటేష్ గోపు ప్రవీణ్ రమేష్ కిషన్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లను సన్మానించిన రాష్ట్ర బీసీ నాయకులు బొమ్మల శంకర్

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లను సన్మానించిన బొమ్మల శంకర్ పట్టణం లోని బుధవారం ఓ ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లను బీసీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్ తన స్వగృహానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గంలో జరిగే వంజరి సంఘానికి ఎలాంటి అభివృద్ధికై మీకు అందుబాటులో ఉండి అన్ని రకాలుగా సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వంజరి యువజన వైస్ చైర్మన్ బొమ్మెల శివ,సంఘ అధ్యక్షులు నల్ల వెంకటేష్,గంగోనే సత్యం, సొంతి చిన్నయ్య, నవోతు రాజేందర్, గంగనే సురేష్, షేక్ వజిత్, షేక్ సాజిద్, నల్ల వెంకటేష్, పటేరి నాగరాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులు అన్ని రంగాలలో ముందుండాలి

వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు పీట్ల శ్రీధర్



**మల్లాపూర్ ప్రభాతవార్త** గ్రామస్థాయిలో తో పాటు రాష్ట్రస్థాయిలో రాజకీయం వ్యాపార రంగాలలో వడ్డెర కులస్తులు ముందుండాలని జాతీయ ఒడ్డెర సంఘం అధ్యక్షుడు పీట్ల శ్రీధర్ అన్నారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన వడ్డెర సంఘ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం వడ్డెర కులస్తులు అన్ని రంగాలు ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సబ్సిడీ పథకాలతో పాటు వ్యాపారం రాజకీయంలో ముందుకె రావాలని కోరారు. ఇక్కడ మల్లాపూర్ మండల వడ్డెర సంఘం నాయకులు భోధస్ శేఖర్, మహేష్ తదితరులు ఉన్నారు

## మంచినీటి సరఫరా పనులు వేగవంతం

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పట్టణ శివారులో మిషన్ భగీరత మంచి నీటి పైపు లైన్ మరమ్మత్తు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. ఈసందర్భంగా పైపు లైను మరమ్మత్తు పనులను బుధవారం జెట్టి లింగం పరిశీల్నిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని వెంకట్రావుపేట శివారు మిషన్ భగిరత పైప్ లైన్ గత ప్రభుత్వంలో డబ్బా మిషన్ భగీరథ గ్రిడ్ నుండి అధిక ప్రెషర్ ఉంటది అని తెలిసి కూడా మెట్పల్లి మెయిన్ కెనాల్ వరకు నాణ్యత లేని పైపులు వేసినందున అనేక సార్లు లేకేజిలు కావడం జరుగుతుందని,దీని వల్ల జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్ డబ్బా మిషన్ భగీరథ గ్రిడ్ నుండి మెయిన్ కెనాల్ మెట్పల్లి వరకు నాణ్యమైన పైప్ లైన్ వేయాలని హెచ్చరిస్తున్నామని,ఇకనుండి మంచినీటి సరఫరా కు అంతరాయం ఏర్పడితే కాంట్రాక్టర్ దే పూర్తి బాధ్యత అని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయం

వెల్లుల్ల విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాధికారి.

జిల్లా విద్యాశాఖ అధికారి రాము.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయం సాదించడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము అన్నారు.రాష్ట్ర స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ ఖోఖో పోటీలలో జగిత్యాల జిల్లా తృతీయ స్థానం సాధించిందని,జగిత్యాల జిల్లా తరపున పోటీలలో పాల్గొన్న మెటుపల్లి మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులైన నవీన్,అభిలాష్,మిథున్ రాజ్ లను జిల్లా విద్యాధికారి కె.రాము జిల్లా కేంద్రంలో ఆయన కార్యాల్నయలో బుధవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేతలకు అందరికి కలిపి రూ. 50వేలు నగదు అందచేయడం జరుగు తుందని, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు భవిష్యత్ లో జాతీయ స్థాయి లో రాణించాలని ఆకాంక్షించారు.ఖోఖో లో చక్కటి శిక్షణ అందిస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అధికారి రవికుమార్,పెటా అధ్యక్షులు విశ్వప్రసాద్,కృష్ణ ప్రసాద్,పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా ఎన్నికైన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షునికి జిల్లా అధ్యక్షుడి సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపల్ 20వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన టీయుడబ్ల్యూ జె ఐజేయు మెట్ పల్లి గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ ను టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు బుధవారం పట్టణంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టీయూ డబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్,అఫ్రోజ్,జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్,కుర్ర రాజేందర్,యానం రాకేష్ ,రఫీ ఉల్లా,సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్,సభ్యులు ఆదిల్ పాషా,రమణ,ఏసమేని గణేష్,ఎండి అభిద్,శశి కుమార్ ,అమ్ముల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## పసికందు మృతికి కారకులను శిక్షించాలి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజకులను గుడిలోకి వెళ్ళకుండ అడ్డుకొని దాడిచేసి రెండు నెలల పసికందు ప్రాణాలు తీసిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని ఆత్మనగర్ రజక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.ఈదాడికి నిరసనగా మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో రజక యువజన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కొవ్వతులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్,ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి, నాయకులు పాలెపు నీల, హరేకృష్ణ శ్రీనివాస్,రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ కు సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మైలారపు లింబాద్రిని చాడ సోదరులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఆయనకు పూలమాలవేసి శాలువా కప్పి అన్నదమ్ములు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చాడ వరప్రసాద్, చాడ చందు, చాడ శ్రీనివాస్, చాడ భూషణ్, చాడ సురేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. ఏడవ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లింబాద్రి చేతుల మీదుగా బుధవారం ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చైర్మన్ లింబాద్రి కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్యతరగతి వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నవీన్, మాజీ కౌన్సిలర్ మన్నేఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాస్ ఓటింగ్ కౌన్సిలర్ మీనా సుఖేందర్‌కు తగదు

బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** ఇటీవల మున్సిపల్ చైర్మన్ ఎన్నికల



నేపథ్యంలో బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ క్రాస్ ఓటింగ్ వేయడం వల్లే బిజెపి మెట్ పల్లి బల్దియా పీఠం చేజారిపోయిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ బొడ్ల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బిజెపిలో సీనియర్ నాయకుడివి అయి ఉండి కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకడం నమ్ముకున్న పార్టీకి ద్రోహం చేయడమేనని ఆరోపించారు. నీకు పదవి దక్కకపోతే పార్టీ విలువలకు, పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా క్రాస్ ఓటింగ్ వేయడం ద్రోహమేనన్నారు. సుఖేందర్ గౌడ్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త, బిజెపి సీనియర్ నాయకుడు అయి ఉండి కూడా బిజెపికి ద్రోహం చేయడం తగదు అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా క్రాస్ ఓటింగ్ వేయడం తో మీరు పార్టీకి, 9 మంది కౌన్సిలర్లకు ద్రోహం చేయడం వల్లే మున్సిపల్ పీఠంపై బిజెపి జెండా ఎగర లేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు ధర్మపురి స్వరూప వేణు గోపాల్, బొడ్ల వసుధ నాగేష్, దోనికల శిరీష నవీన్, బొడ్ల ఆనంద్, అరిసె మురళి, అరిగేలా రాకేష్, కోయల్ కార్ లింగేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లాలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించ నున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని,



జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. ఆయా పరిధిలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీఓలు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ

**సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త**

: జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ బుధవారం సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేశారు .ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న , దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు ఎవరైనా సెకండ్ హ్యాండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు . ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం



జరుగుతుందన్నారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ 35 మంది కార్మికుల పిఎఫ్ పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. 60 సంవత్సరం పైబడిన, మరణించిన, ఆనారోగ్య కారణాలతో పనులకు రాలేని వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలో పెట్టుకోవాలన్నారు. కార్మికులకు పనిభారం



తగ్గించాలన్నారు. మూడు సంవత్సరాల సంబందించిన పిఎఫ్ డబ్బులను కార్మికుల వ్యక్తిగత, ఖాతాలలో వెంటనే జమచేయాలి. మున్సిపల్ కారికికులందరికీ ఈఎస్ఐ ఐడెంటిటీ కార్డులు వెంటనే అందించాలి డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు వారం రోజుల పరిష్కరించకపోతే సమ్మె చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు ఏల్పుల బాలయ్య , రాజయ్య , బాబా కిషన్ , మమత , లక్షి ్మ , యశోద , నరేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. వివిధ ప్రధాన రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని



సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. పరిమితికి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తున్న నాగజ్యోతి పై కాంగ్రెస్ అక్కసు వెళ్లగక్కుతున్నారు

**: బి ఆర్ ఎస్ కొత్తగూడ ఫిబ్రవరి 25 ప్రభాత వార్త**

: ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఉనికిని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు అన్నారు. బుధవారం చరవానిలో విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగజ్యోతి ప్రజల కోసం ప్రశ్నించిన ప్రతీసారి అక్క మీద కాంగ్రెస్ నాయకులు తమ అక్కసును వెళ్లగక్కుతున్నారని, కాంగ్రెస్ నాయకుల ఏడుపే నాగజ్యోతి ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు.హరీష్ రావు దేవన్నపేట పంప్ హౌజ్ ను సందర్శించి ప్రభుత్వానికి సూప్రబలంచనా వ్యయం పెంచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా సోయి తెచ్చుకొని ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు.

# సిరిసిల్ల వార్త



## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అని రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు .వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల లోపల దాగి ఉన్న భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు . నిరంతరం విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల కోసం వారి సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపారు . అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల తో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ రాశారని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ సంజన , జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ , జిల్లా కమిటీ సభ్యులు శివ, నాయకులు మహేష్, నవీన్, రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష చేస్తున్న రైతుల బిక్షాటన

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

కాలువ పనులు పూర్తి చేసి సాగు నీరందించాలని పెద్దలింగాపూర్ లో రైతులు చేస్తున్న నిరాహార దీక్ష బుధవారానికి 16వ రోజుకు చేరుకుంది.దీక్షలో భాగంగా రైతులు ఇల్లంతకుంట మండల కేంద్రములోబిక్షాటన చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి రైతుల భాధలు అర్ధం చేసుకుని వెంటనే కాలువ పనులు పూర్తి చేయాలనీ కోరారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చిన వేళ

**ముస్తాబాద్ ప్రభాత వార్త..**

.సర్పంచ్ ఎన్నికలలో తెర్లుమద్ది గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే నెపంతో సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ ల ఆధ్వర్యములో గ్రామానికి చెందిన75 మందికి సిరిసిల్ల ఎల్వి ప్రసాద్ కంటి ఆ స్పత్రిలో పరీక్షలు నిర్వహించగా అందులో 6 గురికి కంటి ఆపరేషన్ లు చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ మాట్లాడుతూ గ్రామానికి ఇచ్చిన 8 హామీలను దఫాలుగా వారీగా నెరవేర్చుతాననీ అన్నారు.

## పలువురిపై తేనెటీగల దాడి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని రహీం ఖాన్ పేట గ్రామములో బుధవారం తేనెటీగల దాడిలో పలువురు తీవ్ర అశ్వస్థతకు గురి అయ్యారు.వివరాల ప్రకారం బోయినిపల్లి మండలం మాన్వాడ కు చెందిన కొందరు భక్తులు ముస్తాబాద్ మండలములోఉన్న రేగులకుంట ఎల్లమ్మ దైవ దర్శనం నిమిత్తం వెళ్లారు.తిరుగు ప్రయాణములో మండలములోని రహీంఖాన్ పేట ఎల్లమ్మ దేవాలయం వద్ద బుధవారం వంట వార్పు కోసం సిద్ధమవగా పొగ మంటకు పక్కన చింత చెట్టుపై ఉన్న తేనెటీగలు ఒక్క సారిగా దాడి చేయడముతో కీర్తన, వర్షిత్,కనకయ్య,కిష్టయ్య,లావణ్య,రూపలు అస్వస్థతకు గురి కావడముతో వెంటనే మండల కేంద్రములో ఉన్న జయశ్రీ హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయించారు.చికిత్స పొందిన వారికీ ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్ మోళి కృష్ణ తెలిపారు



# జగిత్యాల వార్త

## పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ

**◆ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు**

**◆పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్ (బాలుర) జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్ర పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు విషయాన్ని అధికారులు పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.



విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని కోరారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని తెలిపారు.వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో డిఐఈవో నారాయణ, తహసీల్దార్ రామ్మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అర్పించారు.జగిత్యాల పట్టణంలోని కళాచీ వాడలో అంబేద్కర్ విగ్రహం దుండగులు తొలగించారు అని తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి తిరిగి ప్రతిష్టాపించిన అంబేద్కర్ విగ్రహానికి ప్రాంత ప్రజలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ విదేశాల్లో భారత దేశ ఖ్యాతి విస్తరిస్తున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అటువంటి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ఎవరైతే తొలగించారో అట్టి చర్యను తీవ్రంగా పరిగణించాలి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం అనేది భారతజాతిని అగౌరపరిచినట్లు అవుతుంది ఇట్టి విషయం కేవలం కులానికో మతానికో చెందినటువంటి అంశం కాదు యావత్ భారత జాతికి చెందిన అంశం ప్రతి సంవత్సరం ఇక్కడ ఏప్రిల్ 14వ తేదీ రోజున అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాం భారత నేర శిక్షాస్మృతిలో ఇంతకంటే పెద్ద నేరం ఉండదు నా ప్రజా జీవితంలో కళాచీ వాడ వారితో నాకు మంచి అనుబంధం ఉన్నది రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతంతో నాకు మంచి సంబంధం ముడిపడి ఉన్నది ఇట్టి సంఘటన వెనుక ఉన్న కుట్రను ఛేదించిబాధ్యులను వెంటనే కనుక్కొని వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి కారణం మరియు మనదేశంలో జరుగుతున్న ప్రతి సంక్షేమ పథకాలు అభివృద్ధికి ముఖ్య కారణం డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఇట్టి సంఘటన కేవలం నిమ్న వర్గాలకు సంబంధించినది మాత్రమే కాదు బలహీన, ఉన్నత వర్గాలకు సంబంధించిన అంశం కూడా ఇట్టి సంఘటనకు సంబంధించిన బాధ్యులను మరియు వారి వెనుక ఉన్న ప్రోత్సహించే వారిని అందర్నీ పట్టుకొని విచారించి వారి పైన తగు చర్యలు చేపట్టాలిఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దుర్గయ్య , పీసీసీ కార్యదర్శి బండ శంకర్ , అరె రంజిత్ దార రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు...

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జగిత్యాల నేతలు

**భోగ శ్రావణి పై ఫిర్యాదు**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ను జగిత్యాల బీజేపీ నేతలు బుధవారం హైదరాబాదులో కలిశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి టికెట్ల కేటాయింపులో పాల్పడిన అవకతవకలు, పార్టీ నిధులను దుర్వినియోగం తదితర విషయాలపై పలు ఆధారాలతో లిఖితపూర్వకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ అండదండలతో పార్టీని తన సొంత జాగీరుగా భావిస్తూ గత నలభై సంవత్సరాలుగా ఎన్నో కష్టనష్టాలకోర్చి పార్టీని కాపాడుకుంటూ వస్తున్న సీనియర్ నాయకులను కార్యకర్తలను అవమానాలకు గురిచేస్తూ పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నారని వివరించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో గెలిచే అభ్యర్థులకు టికెట్లు ఇవ్వకుండా సర్వే పేరుతో కట్టుకథలు చెప్పి తమ అనుయాయులకు టికెట్లు కేటాయించిందనీ వివరించారు. అయితే తాను కేటాయించిన టికెట్లు ఎవరికి కూడా డిపాజిట్ దక్కలేదని రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర పార్టీ



కేటాయించిన డబ్బుల్లో కార్యకర్తలకు ఇవ్వకుండా సుమారు కోటి రూపాయల వరకు అవకతవకలకు పాల్పడిందని అన్ని విషయాలపై సమగ్ర విచారణ జరిపి భోగ శ్రావణి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుని కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షున్నీ పూల బొకేతో శాలువాతో సత్కరించారు.రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్ రెడ్డి,బిజెపి రెబల్ కౌన్సిలర్లు అరవ లక్ష్మి ఎ సి స్ రాజు, సీపెల్లి రవీందర్, సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చీటీ చంద్రశేఖర రావు, చంథ సుగుణాకర్ రావు, అక్కినపల్లి రవీందర్, ఆంకర్ సుధాకర్, అల్లలా భగవంత రావు, బలేటి శ్రీనివాస్, నవ్వుతూ సురేష్, కుర్మచలం సతీష్ , బిట్టు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య, భీమా పథకాలు చారిత్రాత్మకం

**-తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, భీమా పథకాలు చరిత్రలో నిలిచి పోతాయని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. టి. పి. సి. ఏ. పెన్షనర్ల జిల్లా శాఖ సమావేశాన్ని బుధవారం జగిత్యాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను, పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీ ఆర్సీ ప్రకటించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య పథకం పేరును ఉద్యోగులు, పెన్షనర్ల పేర్లు వచ్చే విధంగా ఇపిహెచ్ ఎస్ (ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకం)గా పేరు పెట్టాలని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షర సందడి

**చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసం**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ప్రాజెక్ట్ సీడీపీఓ మమత ఆదేశాల మేరకు, జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామపంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ మండల సూపర్వైజర్ లావణ్య ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పల్లె లక్ష్మి రవి సమక్షంలో ఘనంగా జరిగాయి.అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు అంగన్‌వాడీ కేంద్రం పర్యవేక్షణ కోసం నూతనంగా ఆరోగ్య లక్ష్మి కమిటీ ని ఏర్పాటు చేసి,సభ్యులతో సమావేశమయ్యారు.అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం,ఇతర సేవలపై కమిటీతో చర్చించారు అంగన్‌వాడీ సేవలను మరింత పారదర్శకంగా మార్చేందుకు!!పోషణ్ ట్రాకర్,టీహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ ఎన్.హెచ్.టి.ఎస్ యాప్‌ల వినియోగంపై సిబ్బందికి,తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలకు బాలింతలకు,ఆరు ఏళ్లలోపు పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తోందని తల్లులు తమ పిల్లలను ప్రతిరోజూ ప్రీస్కూల్‌కు పంపి,వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లావణ్య,ఆశ కార్యకర్తలు మంజుల, జలజ,ఆర్.పి జల అంగన్‌వాడీ టీచర్లు నీరజ,గంగ జమున ఆయాలు పద్మ తిరుమల చిన్నారుల తల్లులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చర్లపల్లి గ్రామంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామ సర్పంచ్ మేడిపెల్లి వనిత ఆనంద్ రెడ్డితో కలిసి దెబ్బతిన్న పొలాలను సందర్శించి,పంట నష్టం తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా, పంట నష్టం వివరాలను సమగ్రంగా సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులకు త్వరితగతిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి



నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారి బియ్యాల వరుణ్, స్థానిక నాయకులు బాలు పాని గంగ రెడ్డి,ఇల్లేడి రాజేశం,ఇమ్మడి మహిపాల్ ,అధిక సంఖ్యలో రైతులు పాల్గొ న్నారు.

# లక్ష్యానికి చేరువలో రుణాల పంపిణీ

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :






బ్యాంకర్లు,జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని బుధవారం జిల్లాకేంద్రంలోని కెడిసిసిబి సమావేశం మందిరంలోనిర్వహించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు 84.55శాతం రుణాలను పంపిణీ చేసినందుకు బ్యాంకర్లందరినీ కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని బ్యాంకర్లను కోరారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రైతులు వారి రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశంపై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు.202526 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 నెల వరకు రూ. 11358.47 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు.అందులో భాగంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 4665.81 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 2329.25 కోట్లు, విద్యా రుణాలకు రూ. 14.52 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ. 161.52 కోట్లు, ఎస్ హెచ్ జీ గ్రూప్ లోన్స్ రూ.918.38 కోట్లు, ఇతర రంగాలకు సంబంధించి రూ.3268.99 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వనిది కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను, పిఎంఈజిపి, పీఎం విశ్వకర్మ యోజఅప్లికేషన్ లను సత్వరం పరిష్కరించాలని బ్యాంకర్లకి సూచించారు.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం ఫైనాన్షియల్ ఇంక్లూషన్ లో భాగంగా 09.02. 2026 నుంచి 13.02.2026 వరకు "కేవైసి సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు" నినాదముతో కరీంనగర్ జిల్లాలో సభలను నిర్వహించి బ్యాంకులు అవగాహన సదస్సులు నిర్వహించారని తెలియజేశారు. వినియోగదారులు తమ ఖాతాలను తాజా పత్రాలతో నవీకరించాలన్నారు..క్లైమ్ చేయని ఆర్థిక ఆస్తులకు హక్కుదారులు అవసరమైన పత్రాలతో బ్యాంకులను, ఇతర సంస్థలను సంప్రదించి నిధులను తిరిగి పొందాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు అన్ క్లైమేడ్ డిపాజిట్ వివరాలను తెలుసుకోవటానికి గూగుల్లో యుడిజిఎయం పోర్టల్ లో పేరు రిజిస్టర్ చేసుకొని వివరాలతో అకౌంట్ ఉన్నదో లేదో కూడా చూసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని పాత ఖాతాలో మరిచిపోయిన అమోంట్లను తిరిగి తీసుకోవచ్చని సూచించారు.జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు వారి ఖాతాలని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకు వాళ్ళకు ఇచ్చి రి కేవైసి చేసుకోవాలని సూచించారు.ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులందరూ బ్యాంకర్ల నుండి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యాపార అభివృద్ధికై ఉపయోగించాలని, రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఎల్డిఎం ఆంజనేయులు, ఆర్బిఐ ఎల్డీవో యశ్వంత్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఓ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్, డిడబ్ల్యూఓ సరస్వతి, అడిషనల్ డిఆర్డిఏ సునీత,పిడి మెప్మ, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**-పరీక్షలకు సంసిద్ధం చేయండి**

**-అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



మార్చి నెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉపాధ్యాయులకు సూచించారు.చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున రోజు విధిగా పాఠశాలకు రావాలని, ఉపాధ్యాయులతో సందేహాలు నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. మోడల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థితో మాట్లాడి వెనుకబడిన సబ్జెక్టుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రత్యేక తరగతులకు హాజరై పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని సూచించారు. 100 శాతం మంది ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.అడిషనల్ కలెక్టర్ వెంటా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి లు ఉన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, గ్రీవెన్స్ సెల్ ప్రారంభం

**-లాంఛనంగా ప్రారంభించిన సీపీ**

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ , గ్రీవెన్స్ సెల్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలు వారి ఫిర్యాదులను నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ఈ గ్రీవెన్స్ సెల్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇకనుండిట్రాఫిక్ ఉల్లంఘనలు, వేధింపులు లేదా ఇతర ఇబ్బందులపై ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చున్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రజలు వారి విలువైన సలహాలను, సూచనలను అందించవచ్చునని బాధితుల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును రికార్డ్ చేసి, నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజలు గ్రీవెన్స్ సెల్ సేవలను వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , భీంరావు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్, పోలీసు అధికారులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : మేయర్ కొలగాని

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:




నగర పారిశుధ్యాన్ని మెరుగుపరచి స్వచ్ సర్వేక్షన్ 2026లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు కృషి చేస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పారిశుధ్య విభాగ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వందశాతం చెత్త సేకరణ, తడి-పొడి వ్యర్థాల వేర్వేరు సేకరణ, డీఆర్‌సీసీల నిర్వహణ, జీవీపీ పాయింట్ల పర్యవేక్షణ, పెండింగ్ ట్రేడ్ లైసెన్సుల పూర్తి, పన్నుల వసూళ్లు, యంత్రాల వినియోగం తదితర అంశాలపై చర్చించారు. డివిజన్ వారీగా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి పై కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించి ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. కమర్షియల్ ఏరియాల్లో చెత్త సేకరణలో లోపాలపై ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు.డంప్ యార్డులో బయోమైనింగ్ ప్రక్రియ, సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల పారవేతపై కఠిన పర్యవేక్షణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. స్వచ్ఛ్ సర్వేక్షన్‌లో మెరుగైన ఫలితాల కోసం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఎంహెచ్ ఓ సుమన్, సూపర్ వైజర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

## డయాబెటిస్ ఉంటే గాయాన్ని నిరక్ష్యం చేయొద్దు

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త:



మధుమేహం ఉన్నవారు వారి పాదాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అవగాహన లేకపోతే కాలు కోల్పోయే ప్రమాదం ఉందని యశోద హాస్పిటల్ ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ ఎస్. శ్రీకాంత్ రాజు తెలిపారు. బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించి, డయాబెటిక్ రోగులలో వచ్చే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ పై కీలక సూచనలు చేశారు.మధుమేహం దీర్ఘకాలంగా ఉన్నవారిలో కాళ్లకు రక్తప్రసరణ చేసే ధమనులు కుంచించుకుపోతాయన్నారు.దీనినే పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ అంటారనీ తెలిపారు.అప్పుడుపాదాలకు అందాల్సిన ఆక్సిజన్, పోషకాలు అందవన్నారు.షుగర్‌తో నరాలు మొద్దుబారి, గాయమైనా నొప్పి తెలియదన్నారు.చిన్న పుండు కూడా త్వరగా మానకపోవడం వల్ల అది గ్యాంగ్రీన్ (కణజాలం కుళ్లిపోవడం)కు దారితీసి ప్రాణాంతకమవుతుందని తెలిపారు.ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి రావడం లేదా త్వరగా అలసిపోవడం,పాదాలు ఎప్పుడూ చల్లగా ఉండటం,కాళ్ల వేళ్ల రంగు మారి నల్లబడటం (నలుపు రంగులోకి మారితే ప్రమాద సంకేతం) వ్యాధి లక్షణాలని వివరించారు..సకాలంలో స్పందిస్తే కాలు కోల్పోకుండా కాపాడుకోవచ్చని అన్నారు.సమయానికి స్పందించడం ద్వారా 90శాతం మందిలో కాలు తొలగించాల్సిన అవసరం లేకుండా చికిత్స చేయవచ్చని పేర్కొన్నారు.యశోద హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్, జమ్మికుంటలో... ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## 82మంది పరీక్షలకు గైర్హాజర్.. అధికారుల వెల్లడి..



**జమ్మికుంటప్రుహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభం కాగా, కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంత వాతవరణంలో ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ పట్టణంలో పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, కెసి క్యాంపులోని మైనార్టీ జూనియర్ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా అధికారులు ఏర్పాటు చేసారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, స్రవంతి జూనియర్ కళాశాలలో అధికారులు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసారు. కాగా, మొదటి రోజు తెలుగు, సంస్కృతం, ఉర్దు పరీక్షలు ప్రారంభమయ్యాయి. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 295మంది పరీక్షలు రాయడానికి ఉండగా, 288మంది హాజరైయ్యారు. మైనార్టీ కళాశాలలో 241మందిని కేటాయించగా 235 మంది విద్యార్థులు హాజరైయ్యారు. కాకతీయ జూనియర్ కళాశాలలో 137మంది విద్యార్థులను కేటాయించగా 118మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైయ్యారు. ఈ మూడు కేంద్రాలలో 32మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ కస్టోడియన్ అధికారి ప్రసాద్ వెల్లడించారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగా చేరుకోవాలని ఆయన సూచించారు. మూడు పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరగడానికి రాష్ట్ర ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 229మంది విద్యార్థులకు గాను అక్కడ 9మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనారు. కాకతీయ జూనియర్ కళాశాలలో 289మంది విద్యార్థులను కేటాయించగా 33మంది విద్యార్థులు అబ్‌సెంట్ అయ్యారు. స్రవంతి జూనియర్ కళాశాలలో 227 మంది విద్యార్థులను కేటాయించగా 8మంది విద్యార్థులు గైర్హాజరైనారు. మొత్తం జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలలో ఆరు పరీక్ష కేంద్రాలలో గైర్హజరైనవారి సంఖ్య 82అని అధికారులు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144సెక్షన్ విదించారు. హుజురాబాద్‌లో సిఐ కర్ణాకర్, జమ్మికుంట సిఐ రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.

# జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో..
# కొత్త చైర్మన్ దిలీప్ ప్రత్యేక పూజలు..

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో అపరశబరిమలైగా పేరుగాంచిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం జమ్మికుంట మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) ఆయన సహచర వార్డు కౌన్సిలర్లు అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక నిత్యగణపతి హోమం నిర్వహించగా, దిలీప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్‌గా ఎన్నికైన మొదటిసారి అయ్యప్ప స్వామి దేవాలయాన్ని బుధవారం దర్శించుకున్న ప్రశాంత్‌కుమార్‌కు ఆలయ కమిటీ పూజరులు, పాలకవర్గ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వామి మూలవిగ్రహానికి బ్రాహ్మణులు ప్రత్యేక నవవిధ అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్ మున్సిపల్ కౌన్సిలర్లను ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ పాలకవర్గసభ్యులు కొత్త చైర్మన్ దిలీప్‌ను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ చైర్మన్ జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో జమ్మికుంట పట్టణం సుభిక్షంగా, సుఖ శాంతులతో దినదిన ప్రవర్తనమానమవుతూ అభివృద్ధి చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణాన్ని అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ప్రశాంత్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావిద్, అయ్యప్ప గురుస్వాములు మామిడాల మనోహర్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, దండ ఎల్లారెడ్డి గురుస్వామి, ముష్కె వీరరాజు గురుస్వామి, సహర శ్రీనివాస్ గురుస్వామి, సామాల ప్రతాప్‌రెడ్డి గురుస్వామి, ఒల్లాల జగదీశ్వర్ గురుస్వామి, ఎదులాపురం అశోక్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, సిహెచ్ వెంకట్‌రెడ్డి గురుస్వామిలతో పాటు పలువురు అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# నేత్రదాత చిదురాల శ్రీనివాస్ సంస్మరణ సభ...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో నేత్రదాత చిదురాల శ్రీనివాస్ (60)సంస్మరణ సభను బుధవారం వారి నివాసంలో కుటుంబ సభ్యులు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. జమ్మికుంట దుర్గా కాలనీకి చెందిన చిదురాల శ్రీనివాస్ ఈనెల 13న గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు. బుధవారం నేత్రదాత నివాసములో సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం.నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు(డీలర్) నేత్ర,అవయవ,శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అవగాహన కల్పించి, భార్య భాగ్యలక్ష్మి కుమారుడు కార్తీక్. కూతురు ఆకినపల్లి అనూష, అల్లుడు విజయకుమార్ లకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు,ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ను సన్మానించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, యువ నాయకులు పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో సాగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం మీద గెలిచి బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

# హుజూరాబాద్ వార్త

# ప్రశాంతత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలో, ప్రశాంతత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇట్టి ఇంటర్ పరీక్షలు మండలంలో, రెండు సెంటర్ లలో, పరీక్షలు జరుగుతుండగా, మోడల్ స్కూల్ లో, 296 మంది విద్యార్థులకు గాను 290 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అని చీఫ్ సూపర్ండెంట్ అనిత తెలిపారు.గౌట్ జూనియర్ కాలేజీ లో, 299 మంది విద్యార్థులకు గాను 294 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అని చీఫ్ సూపరిండెంట్ మాధవి తెలిపారు.పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో మొదలయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగినది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంట ముందే ఎగ్జామ్ సెంటర్లకు చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రాల్లోకి సిబ్బంది అనుమతించారు.ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ, పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కమలాపూర్ లో రెండు సెంటర్ల వద్ద సిపి ఆదేశాల మేరకు, పకడ్బందీగా పోలీసు బందోబస్తు ను, ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరంలో ఉన్న షాపులను మూసివేయించడం జరిగిందన్నారు. రెండు సెంటర్లలో ప్రశాంతత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ నవీన్ తెలిపారు. విద్యార్థులు తమ పరీక్షలను సుస్థిరంగా, సుఖంగా రాసి, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని కోరుకుంటున్నామని సిఐ నవీన్ తెలిపారు.

# 12 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత..

## 7 ట్రాక్టర్ల పై కేసు నమోదు..



**వీణవంక, ప్రభాత వార్త:** వీణ వంక మండలం చ ల్లూరు మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన మామిడి చంద్రయ్యా ,మామిడి కిరణ్ ,బొంగోని శ్రీధర్, తీగ ల రామ్,దామెర శాంత , దామే ర నర్సయ్యా,శివ రాత్రి మహేష్ లతో పాటు అదే గ్రామానికి చెందిన కుంచెం కుమార్,బొమ్మల బాబు,శివ రాత్రి లింగయ్య ల తో పాటు 12 మంది ట్రాక్టర్ల యజమానులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచార ము మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కె.లక్ష్మీ నారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి లు జాయింట్ అపరేషన్ లో దాడి చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.పట్టు కొన్న సమయములో ట్రాక్టర్ల వద్ద ఎలాంటి ఇందిరమ్మ అనుమతులు లేకున్న , అదే గ్రామానికి చెందిన అంజి అనే .వ్యక్తి అందులో నుండి నాలుగు ట్రాక్టర్ల కు అనుమతులున్నాయని చూపించడంతో ఆ నాలుగు ట్రాక్టర్ల పై కేసు నమోదు చేయలేదని,మా వద్ద అనుమతులున్న ఎస్సై నిరాకరించి కేసు లు నమోదు చేశారని ట్రాక్టర్ల యజమానులు మామిడి చంద్రయ్యా,మామిడి కిరణ్,బొంగోని శ్రీధర్ లు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టుకొన్న ఏడు ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి బుధవారం తెలిపారు.ఈ విషయం పై ఎస్సై నీ వివరణ కోరగా స్పందించలేదు.

# విద్యార్థులకు పెన్నుల పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:** వీణ వంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థులకు బుధవారం సోల్జర్ కి గన్ను..స్టూడెంట్ కి పెన్ను అనే స్ఫూర్తి దాయక నినాదంతో తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యములో సరస్వతి కటాక్ష ము పేరుతోచిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకుడు సురేష్ ఆత్మ రామ్ మహరాజ్ సంకల్పముతో ఉచితపెన్నుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమములో వ్యవస్థాపక చైర్మన్ ఊ ట్కూరి శ్రీనివాస్ రెడ్డి,విద్యాధికారి శోభారాణి ,దేవునూరి శ్రీనివాస్,జక్కుల శ్రీనివాస్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చైర్మన్ పదవి అధికారం కాదు సేవ చేసే భాగ్యంగా భావిస్తున్న

బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య

శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే విజయరమణారావు

కలిసి పని చేద్దాం పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





అందరి సహకారంతో పెద్దపల్లి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తామని మున్సిపల్‌చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ రమణారావు సమక్షంలో చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించారు. ముందుగా చైర్మన్ చాంబర్‌లో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం చైర్మన్, వైస్‌చైర్మన్ బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు సమక్షంలో తన పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపి, చైర్మన్, పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లన్న మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలను అప్పగించిన విజ్జన్నకు రుణపడి ఉంటామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ పట్టణంలో సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగాను. ఇక్కడి రోడ్ల మీద నడిచాను, కంచెర బావి నీళ్లు తాగి పెరిగినవాడినని, ఇక్కడి సమస్యలను దగ్గరగా చూశానన్నారు. అందుకే ఈ పదవిని అధికారంగా కాకుండా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ఇంకా చాలా మెరుగుపరచాల్సిన అంశాలు ఉన్నాయని వాటి అన్నిటిని అందరి సహకారంతో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి శుభ్రమైన తాగునీరు, మంచి డ్రైనేజీ వ్యవస్థ, పక్కాగా తడి, పొడి చెత్త అమలు, రోడ్లు, వీధుల దీపాలు, పార్కుల అభివృద్ధి, మెరుగైన ఆరోగ్యం, విద్యా సౌకర్యాలు, యువతకు ఉపాధి అవకాశాలు, స్వచ్ఛతకు పెద్దపీట వేస్తా అన్నారు. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని, పారదర్శకంగా, నిజాయితీగా, పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా పనిచేస్తానని మాట ఇస్తున్నానని తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌ను తోటి కౌన్సిలర్లు, అధికారులు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద పిల్లల కోసం ఉచిత ఆత్మరక్షణ శిబిరాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశంలోని పేద, అనాథ మరియు వెనుకబడిన వర్గాల చిన్నారులకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అందించేందుకుకియో ప్రత్యేక సామాజిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.“మిషన్ స్ట్రాంగ్ చిల్డ్రన్ – స్ట్రాంగ్ ఇండియా” పేరుతో ఫిబ్రవరి 2026లో దేశవ్యాప్తంగా ఉచిత ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సంస్థ ప్రకటించింది.పిల్లల్లో భద్రతా అవగాహన పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. బాలబాలికలకు ప్రాథమిక ఆత్మరక్షణ పద్ధతులు, శారీరక దృఢత్వం, మానసిక ధైర్యం పెంపొందించే విధంగా శిక్షణ అందించనున్నారు.ఈ శిబిరాలను అర్హత కలిగిన, నమోదిత కరాటే శిక్షకుల ద్వారా నిర్వహించనున్నట్లు కియో స్పష్టం చేసింది. శిక్షణ అందించే కోచ్‌లకు సంస్థ తరఫున పారితోషికంతో పాటు ప్రశంసాపత్రాలు అందజేయనుంది. రాష్ట్ర అనుబంధ సంఘాలు తమ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, పార్కులు, కాలనీలు తదితర ప్రాంతాల్లో శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నాయి.ఇదిలా ఉండగా, స్థానిక స్థాయిలో కరాటే మొండయ్య ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల లో 500 మంది బాలికలకు ఇప్పటికే ఆత్మరక్షణ శిక్షణ అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు, సమాజంలో భద్రతా భావన బలపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.దేశ భవిష్యత్తైన పిల్లలను శారీరకంగా, మానసికంగా బలపర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కియో పేర్కొంది. సమాజ అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును ఈ శిబిరాలు ప్రతిబింబిస్తున్నాయని వెల్లడించింది.

# రామగుండం ఎన్టిపిసి విద్యుత్ కేంద్రాల్లో సమీక్ష

-ప్రాంతీయ కార్యనిర్వాహక డైరెక్టర్ అరిందమ్ సిన్హా పర్యటన

గోదావరిఖని, ప్రభాతవార్త:



తూర్పు ప్రాంతం-2 , దక్షిణ ప్రాంతాలకు ప్రాంతీయ కార్యనిర్వాహక డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సిన్హా బుధవారం రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను సందర్శించారు. పర్యటనలో భాగంగా విద్యుత్ ఉత్పత్తి, నిర్వహణ, భద్రతా చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.మొదటగా రామగుండం ఎన్టిపిసి ప్రధాన నియంత్రణ గదిని పరిశీలించి, ఉత్పత్తి సామర్థ్యం, యంత్రాంగ పనితీరు వివరాలను అధికారులు నుంచి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ విద్యుత్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. అక్కడి నియంత్రణ గదిని సందర్శించి సిబ్బందితో మాట్లాడి, విద్యుత్ ఉత్పత్తి విధానాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా యువ అధికారులతో పాటు కార్మిక సంఘాలు, సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి పరస్పర అవగాహనకు ప్రాధాన్యం ఇచ్చారు.తరువాత విభాగాధిపతులు, కేంద్రాధికారులతో నిర్వహించిన సమగ్ర సమావేశంలో ఉత్పత్తి ప్రమాణాలు, భవిష్యత్ కార్యాచరణ, సామర్థ్య వృద్ధిపై చర్చించారు.ఈ పర్యటన ద్వారా రామగుండం, తెలంగాణ విద్యుత్ కేంద్రాల్లో ఉత్తమ పనితీరు, సమన్వయం, నిరంతర అభివృద్ధికి నాయకత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టమైంది.

# పెద్దపల్లి వార్త

## ఏఐఎఫ్‌బి పార్టీ జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్ నియామకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) తెలంగాణరాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా కొలిపాక శ్రీనివాస్‌ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి ప్రకటించారు. ఈ నియామకం తక్షణ అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతం లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు. మండల, పట్టణ, గ్రామ స్థాయి కమిటీలను సమన్వయం చేసి పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని శ్రీనివాస్‌కు సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై ఆందోళనలు, ప్రభుత్వ విధానాలపై స్పందన వంటి అంశాల్లో చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. సుభాష్ చంద్ర బోస్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ జిల్లాలో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. యువత, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. కొలిపాక శ్రీనివాస్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## వెంకట్రావుపల్లిలో అభివృద్ధి బాట

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ

ప్రణాళికాబద్ధంగా పనుల పూర్తికి అధికారులకు ఆదేశం

సర్పంచ్ మచ్చ అరుణయాదగిరి



**జూలపల్లి, ప్రభాతవార్త:**పారిశుద్ధ్య మెరుగుదలకే పెద్దపీట వేస్తామని వెంకట్రావుపల్లి సర్పంచ్ మచ్చ అరుణయాదగిరి అన్నారు.ఈ మేరకు బుధవారం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మచ్చ అరుణయాదగిరి ఘనంగా భూమి పూజ నిర్వహించారు.స్థానిక హనుమాన్ ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేసి పనులను ప్రారంభించారు.గ్రామంలో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ నిధుల వినియోగంపై స్పష్టతనిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి నేరేడుగొమ్మ సాగర్ రావు పాల్గొని నిర్మాణ నాణ్యతపై సూచనలు చేశారు.అలాగే ఉప సర్పంచ్ పర్లపల్లి రవి,వివిధ వార్డుల సభ్యులు,గ్రామ పెద్దలు ఈ అభివృద్ధి పనిలో భాగస్వాములయ్యారు.మురుగునీటి పారుదల సాఫీగా జరిగేలా పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సర్పంచ్ సూచనలు చేశారు.గ్రామాభివృద్ధిలో ఇదొక కీలక అడుగు అని స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా,నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# ఓటర్ జాబితా లో తప్పుల సవరించుకోవాలి

- పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బిఎల్ఓ లు,జిపిఓ లు,పంచాయతీ కార్యదర్శుల కు 2022-2025 ఓటర్ లిస్టు క్రమము ఓటర్ మ్యాపింగ్ చేయాలని,అలాగే ఓటర్ జాబితాల తప్పులుంటే సరిచేయాలని,బిఎల్ఓ లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమంలో



తాహసిల్దార్ సిరిపురం గిరి, ఎంపీఓ శేషయ్య సూరి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బిఎల్ఓ లు,జిపిఓ లు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవాలలో పాల్గొనండి

## బిజెపి మండల అధ్యక్షులు మల్లేశం

మల్యాల /ప్రభాతవార్త



ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి పార్లమెంట్ స్థాయి లో ప్రధానమంత్రి క్రీడ సంసద్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం తెలిపారు, ఇందుకోసం ఈనెల 25 నుండి 27 వరకు మండల స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, హాకీ ,కోకో, అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొను ఆసక్తి గల క్రీడాకారులకు ఉచిత నమోదు ప్రక్రియ మొదలైందని ఈనెల 28న టీం లకు డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు, ఎంపికైన టీం లకు మొదట అసెంబ్లీ స్థాయిలో (చొప్పదండి) గంగాధర మండల కేంద్రంలో మార్చి 1 నుండి 3 వరకు క్రీడలు నిర్వహించి, క్రీడల్లో గెలిచిన మొదటి, రెండవ స్థానం గెలిచిన జట్లకు బహుమతులు తోపాటు పార్లమెంటు స్థాయి పోటీలకు ఎంపిక చేసి మార్చి 5 నుండి 7 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు, గెలుపొందిన వారికి మార్చి 8న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు బహుమతులు అందజేయడం జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు పోటీలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు,

# చొప్పదండి వార్త



## డ్రైనేజీ కాల్వ పై మట్టికుప్పలు తొలగించరా?

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల లోని మార్కండేయ గుడి నుండి ముత్యంపేటకు వెళ్లే దారి పక్కన చెరువు సమీపంలో డ్రైనేజీ కాల్వ పైమొరం కుప్పలు నింపడంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు, దీనివల్ల మురికి కాలువల ప్రవాహం ఆగిపోయి తిరిగి ఇళ్లలోకి వచ్చే పరిస్థితి నెలకొందని 15వ వార్డు ప్రజలు ఆరోపించారు, అయితే డ్రైనేజీ సమీపంలోనే చెరువు ఉండడంతో కొందరు కావాలనే మట్టి నింపుతూ చెరువు ఆక్రమణకు పథకం ప్రకారం రాత్రి వేళలో వ్యర్థాలను, మట్టి మొరం నింపుతున్నారని స్థానికులు అంటున్నారు, గ్రామపంచాయతీ అధికారు లు చెరువు సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణకు గురి కాకుండా హెచ్చరిక బోర్డులు, హద్దులు ఏర్పాటు చేసి డ్రైనేజీ కాలువపై నింపిన మొరం తొలగించాలని వారు కోరుతున్నారు,

## వైభవోపేతంగా పుష్పార్చన

రామడుగు ప్రభాతవార్త,;



రామడుగు మండలం వెదిర గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 54వ వార్షికోత్సవ అధ్యాయన కళ్యాణ మహోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వేద పండితులు శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కి విశేషాలు అభిషేకం, పుష్పార్చన, అధ్యాయనోత్సవం ,ద్రావిడ వేద పారాయణం ,స్వామి వారి ఆరాధన, నివేదన, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న బి రెడ్డి సుమన ప్రేమ్ సాగర్ రెడ్డి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ డాక్టర్ బారాది సుప్రజ ప్రణయ్ కుమార్ రెడ్డి, గుర్రాల సుశ్విత త్రినాథ్ రెడ్డిలతో పాటుగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెన్నమనేని రాజేందర్ రావు, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ,చెన్నమనేని రవీందర్రావు, రెడ్డి సంఘం అధ్యక్షులు దొడ్డ లచ్చిరెడ్డిలతోపాటుగా భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్ దంపతుల కుమార్తె సాయి ప్రసన్న వివాహము నాగర్జున తో జరగడంతో చెప్పుదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వధూవరులను ఆశీర్వదించారు దంపతులు ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సునీత శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చందు కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ కనుమల్లరాజశేఖర్ ఒలుగుత్తుల సురేష్ కొత్త రంగారెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి గుర్రం రాజేందర్రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి కానుక పేరుతో ఆర్థిక సహాయం

గంగాధర,ప్రభాత వార్త :



మండలంలో ని కురిక్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కడారి రేణుక కనకయ్య ఆడపిల్ల పుట్టిన సందర్భాన్ని ఒక పండుగలా భావించి గ్రామంలో పుట్టిన ఆడపిల్లల కి మహాలక్ష్మి కానుక పేరుతో ఆర్థిక సాయం అందించారు గ్రామంలోని కనుక్కుట్ల రాకేష్ లాస్య కుమార్తె నామకరణ మహోత్సవం సందర్భంగా ఆ పాపకు 2016 రూపాయలు మహాలక్ష్మి కానుకగా, ఆడపిల్లల చదువు, భవిష్యత్తు పట్ల అవగాహన కల్పిస్తూ నగదును అందజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండారపు మహేష్,సెక్రటరీ జ్యోతి, వార్డు సభ్యులు కళ్యాణి, కీర్తన వెంకటేష్,మహేందర్, రాజేశ్వరి రాజు,మహేందర్ పాల్గొన్నారు

## పదవి ముద్దు.. శిక్షణ వద్దా?

### మేడిపల్లిలో వార్డ్ సభ్యుల నిరక్ష్యం చర్చనీయాంశం

మేడిపల్లి, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామస్థాయి పరిపాలనకు కీలకమైన వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమం మేడిపల్లి మండలంలో నిరక్ష్యానికి గురవుతోంది. తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, పంచాయతీ విభాగం భాగంగా ఈ నెల 23 నుండి 27 వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐదు రోజుల ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.మండలంలో మొత్తం 100 మందికి పైగా వార్డ్ సభ్యులు ఎన్నిక కాగా, బుధవారం శిక్షణకు మాత్రం కేవలం 8 మంది (ముగ్గురు మహిళలు, ఐదుగురు పురుషులు) మాత్రమే హాజరుకావడం తీవ్ర చర్చకు దారితీసింది. కనీసం 50 శాతం హాజరు ఉంటుందని భావించిన అధికారులకు, 10 శాతం కూడా లేకపోవడం నిరాశ కలిగించింది.

**బాధ్యతల పట్ల నిరక్ష ్యమ్లా?**

గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పథకాల పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలు వార్డ్ సభ్యులపై ఉంటాయి. ఈ బాధ్యతలను సమర్థంగా నిర్వహించేందుకు శిక్షణ అవసరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయితే కొంతమంది సభ్యుల తీరు "పదవి ముద్దు.. శిక్షణ వద్దు" అన్నట్లుగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు.

**ఎన్నికల ఖర్చులు – సేవాభావం ఎక్కడ?**

ఎన్నికల సమయంలో లక్షల రూపాయలు ఖర్చుచేసి గెలిచిన తర్వాత, శిక్షణ వంటి ప్రాథమిక బాధ్యతలకు హాజరుకాకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజలు ఓటు వేసి ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను సక్రమంగా తెలుసుకోకపోతే గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**అధికారుల చర్యలు ఏమిటి?**

శిక్షణ ప్రారంభానికి ముందు గ్రామ కార్యదర్శుల ద్వారా ప్రతీ వార్డ్ సభ్యుడికి సమాచారం అందించినప్పటికీ హాజరు కాని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శిక్షణను తప్పనిసరి చేస్తూ, గైర్హాజరైన సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు."ప్రజలు ఎన్నుకున్న పదవికి గౌరవం ఇవ్వాలి. శిక్షణ తీసుకోకుండా నిరక్ష ్యం చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లే" అని స్థానికులు వాపోతున్నారు.ఇకముందు జరిగే శిక్షణ తరగతుల్లో అయినా వార్డ్ సభ్యులు పూర్తి స్థాయిలో హాజరై తమ బాధ్యతలను తెలుసుకుంటారా? లేక డుమ్మా పద్ధతినే కొనసాగిస్తారా? అనే అంశంపై ప్రజలు, అధికారులు గమనిస్తున్నారు.గ్రామాల అభివృద్ధికి బాధ్యతాయుతమైన నాయకత్వం అవసరమని ప్రజల అభిప్రాయం. అధికారులు కఠినంగా వ్యవహరించి, ప్రతి వార్డ్ సభ్యుడు శిక్షణలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.



## భయాన్ని వీడితే విజయాన్ని సాధిస్తారు

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ విద్యార్థులు భయాన్ని వీడితే పరీక్షల్లో విజయాన్ని సాధిస్తారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభం కావడంతో విద్యార్థులకు పలు సూచనలు చేశారు పరీక్ష సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు ఎలాంటి ఆందోళన చెందకుండా నిలకడగా ఏకాగ్రతతో పరీక్షలను రాయాలని సూచించారు ప్రతి ప్రశ్నను తప్పకుండా అటెంప్ట్ చేయాలని సూచించారు విద్యార్థులు విద్యారంగంలో రాణించాలని కోరారు విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమైనదని అన్నారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నిలవాలని కోరారు ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు మంచి ఫలితాలను సాధించి జీవితంలో స్థిరపడేలా ఎదగాలని విద్యార్థులకు సూచించారు

## మోతె వాగులోకి నీటి విడుదల

రామడుగు, ప్రభాతవార్త:



ప్రతీ ఏడాది వేసంగిలో రామడుగు మండలంలోని రామడుగు, కొరటపల్లి, గోలి రామయ్యపల్లి, రుద్రారం, మోతె, కొక్కెరకుంట గ్రామాలకు నీటి ఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆయా గ్రామాల రైతులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు తెలుపగా బుధవారం నారాయణపూర్ చెరువు నుండి మోతె వాగులోకి పైపులు వేయించి నీటిని విడుదల చేయించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం. మోతె వాగులోకి నీటిని విడుదల చేసిన సందర్భంగా రామడుగు మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్. తెలిపారు.

# పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్‌పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..బుధవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ఓపెన్ జిమ్,26 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్,10 లక్షలతో మహిళా సమైక్య భవన నిర్మాణం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్,12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని తెలిపారు.వట్టేముల గ్రామానికి ఇప్పటి వరకు వివిధ అబివృద్ధి పనులకు సుమారు 2 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి తెలిపారు..వట్టేముల చెక్కపల్లి రోడ్డు ను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..రోడ్డు కు ఇరు వైపుల సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపడతామని,వట్టేముల జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు..మహిళలు సాధికారత సాధించే వరకు ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటుందన్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా.. ఆర్థికంగా నిలబెడుతూ వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా చర్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించారని తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళా తల్లులను లక్ష అధికారులు చేయాలని పావలా వడ్డీ రుణాలు అందించి మహిళా సంఘాలకు బలమైన ఊతమిచ్చారని గుర్తు చేశారు. మహిళలను లక్ష్యాధికారులుగా తీర్చిదిద్దాలని ఆయన సంకల్పించారని తెలిపారు. అయితే గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోకుండా, సభ్యులను కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శించారు.ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ఇప్పటి వరకు మూడు సార్లు మహిళా సంఘాలు చెల్లించిన వడ్డీ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. మహిళల సాధికారత కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించే పథకం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు..ఇట్టి కార్యక్రమంలో నమిలిగుండుపల్లి సర్పంచ్ వేముల సతీష్ కుమార్ రెడ్డీ ఉపసర్పంచ్ గుంటి వంశీ కృష్ణ మరియు మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం వట్టెంల సర్పంచ్ రంగు వెంకటేశం మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు మరియు సీనియర్ నాయకులు గ్రామప్రజలు వార్డ్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

# లింగంపల్లి గ్రామానికి వెళ్లే హై లెవల్ బ్రిడ్జి ఉంటదా.. ఊడుతదా

## సర్పంచ్, ఎమ్మార్వోకి గ్రామపంచాయతీ పాలకవర్గం వినతి పత్రం

వేములడ రూరల్ ప్రభాతవార్త:





హనుమాజీ పేటలో ఇసుకతవకాలపై ఆందోళన బ్రిడ్జికి ప్రమాదం పొంచి ఉందన్న పాలకవర్గం భూగర్భ జలాలు అడుగంటి పోతాయి ఇసుక రవాణాపై అధికారులకు ఫిర్యాదు వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో జరుగుతున్న ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని గ్రామ సర్పంచ్ జంకె మధు తో పాటు పంచాయతీ పాలకవర్గం కోరారు ఈ మేరకు వారు వేములవాడ మండల ఎమ్మార్వో అధికారి అబు బాకర్ కు వినతి పత్రం సమర్పించారు గ్రామంలోని మూల వాగు నుండి యదేచ్చగా ఇసుకను తరలిస్తుండడంతో హనుమాజీపేట నుండి లింగంపల్లి కి వెళ్లే హై లెవెల్ బ్రిడ్జి పునాదులు దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు గ్రామానికి చెందిన మంచినీటి బావుల సమీపంలో ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని దీనివల్ల రాబోయే వేసవిలో తీవ్ర నీతి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు ఇసుక రవాణా కారణంగా పైప్ లైన్లు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు వెంటనే ఇసుక తవ్వకాలను ఆపివేయాలని అధికారులను కోరారు

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జగదాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండలం గైదిగుట్ట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శ్రీ జగదాంబ దేవి,సంత్ సేవాలాల్ మహారాజ్ లా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి గిరిజనుల గురువు కైలాస్ టెక్ డి లింబ మహారాజ్ హాజరై విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయనను జగదాంబ దేవి మాలధారణ చేసుకున్న భక్తులు, గ్రామస్తులు గిరిజన సాంప్రదాయ దుస్తులలో ఆటపాటలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం జగదాంబ దేవికి చండీయాగం నిర్వహించి బోనాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులను చల్లగా చూడాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిషన్,ఆలయ చైర్మన్ సంతోష్, రిటైర్డ్ ఏడి లక్ష్మణ్ నాయక్,వివిధ పార్టీల నాయకులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షలు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభం అయిన ఇంటర్మీడియట్ పరీక్షలు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..ఇంటర్ మొదటి సంవత్సరంలో 130 మంది విద్యార్థులు ఈ రోజు పరీక్షలకు హాజరయ్యారని అన్నారు.పరీక్షలు ముగిసే వరకు పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మండలనికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

వేములవాడ వార్త

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాల బహూకరణ

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గురువారం నుండి ప్రారంభమయ్యే అధ్యయన బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ కు చెందిన కాసర్ల రాజేశ్వర్ రెడ్డి సురేఖ దంపతులు స్వామి వారికి బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు, ఆదివారం జరిగే కళ్యాణానికి పట్టు వస్త్రాలను ముందస్తుగా అందజేశారు,ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు రాజేశ్వర్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్ట వస్త్రాలను సమర్పించడం ఆనావాయితీగా వస్తుంది, బుధవారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులకు పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన బండపల్లి వెంకటేశ్వర స్వామి

## నేటి నుండి ప్రారంభం

చందుర్తి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతం పై వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్స వాలు గురువారం నుండి వైభవంగా ప్రారంభం కానున్నాయి,ఈనెల 26వ తేదీ నుండి మార్చి రెండవ తేదీ వరకు 5 రోజులపాటు అధ్యయన బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు, బ్రహ్మోత్స వాల్లో భాగంగా మార్చి 1వ తేదీన ఆదివారం ఉదయం 11:45 నిమి షాలకు స్వామి వారి కళ్యాణాన్ని వైభ వంగా నిర్వహించనున్నారు, అలాగే రెండవ తేదీన రథోత్సవం నిర్వహి స్తారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ప్రధాన అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు, గ్రామ సర్పంచి కటకం మల్లేశం ఆలయ కమిటీ అధ్యక్షులు కొండ లక్ష్మణ్ గౌడ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు, భక్తులకు వేసవి దృష్ట్యా చలవ పందిళ్లు, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు, బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది,

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాల బహూకరణ

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గురువారం నుండి ప్రారంభమయ్యే అధ్యయన బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్ కు చెందిన కాసర్ల రాజేశ్వర్ రెడ్డి సురేఖ దంపతులు స్వామి వారికి బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు, ఆదివారం జరిగే కళ్యాణానికి పట్టు వస్త్రాలను ముందస్తుగా అందజేశారు,ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు రాజేశ్వర్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్ట వస్త్రాలను సమర్పించడం ఆనావాయితీగా వస్తుంది, బుధవారం వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతాచార్యులకు పట్టు వస్త్రాలను సమర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదు

## రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ఆరోపణలు

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదని బోయిన్ పేటలో లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు అసత్య ఆరోపణలు చేస్తున్న కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి మతి భ్రమించి మాట్లాడుతున్నారనీ వారు చేస్తున్న ఆరోపణలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గుండ రాజు, తీగల సమ్మయ్య, పోలు శివ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు



నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని, ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని వారు ఆరోపించారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు వరం లాంటిదని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం రామగిరి మండలం పన్నూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందనిఇండ్లు లేని నిరుపేదలకు కట్టించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్హులైన లబ్ధిదారులు ముందుకు వస్తే మంజూరు చేస్తామని అలాగేఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతూ ప్రభుత్వం



ముందుకెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మహేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న దేవునూరి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గొర్రె నరేష్ , ఏఎంసీ డైరెక్టర్ ప్రవీణ్, మాజీ వార్డ్ నెంబర్ పెరుమాండ్ల ప్రసాద్, వార్డ్ మెంబర్ చేతి సుధాకర్, సల్పాల సదానందం, గాజుల భూమయ్య, సిద్ధం బన్నీ, కొండం రవితేజ తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మంథని ప్రభాతవార్త:



ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు తెలుగు, హిందీ సంస్కృతం ఉర్దూ పరీక్షలు జరిగాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికల కళాశాలలో మొత్తం 208 మంది విద్యార్థులకు గాను 202 మంది హజరయ్యారు. బాలుర కళాశాలలో 158 మందికి గాను 154 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

# గరికపాటి రాకతో ఆధ్యాత్మిక శోభతో ఉట్టిపడుతున్న మంథని

మంథని ప్రభాతవార్త:



మహా సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు మంథని పట్టణానికి ప్రవచనాలు చెప్పటానికి రావడంతో మంథని పట్టణంలో



ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతుంది. మంథనిలో ఈ నెల 24 నుంచి 26 వరకు గరికపాటి నరసింహారావు ప్రవచనాలను చెబుతూ ఉండడంతో పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆయన ప్రవచనాలు వినటానికి వేలాది మంది భక్తులు వస్తున్నారు. దీనితో పట్టణంలో ఆధ్యాత్మిక వెల్లి విరుస్తుంది. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడం తో పాటు ప్రవచనాలు వినటానికి వచ్చే వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. మూడు రోజుల పాటు ప్రవచనాలు చెప్పటానికి మంథని కి వచ్చిన గరికపాటి కీ ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అయ్యప్ప దేవాలయం వరకు మహిళల కోలాటం పేద పండితుల ఆధ్వర్యంలో ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గరికపాటి ప్రవచనాలు మంథని కి చెందిన వారు ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు మంథని కి వచ్చి మూడు రోజులపాటు ఇక్కడే ఉండి గరిక పాటి ప్రవచనాలు వినడానికి ఏర్పాట్లు సైతం చేసుకున్నారు. ఈ ప్రవచనాలు వినటానికి రెండవ రోజు బుధవారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వచ్చి శ్రద్ధగా ప్రవచనాలు వినడం విశేషం.

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిఎంలు

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రామగుండం ఆర్ జి 3 జనరల్ మేనేజర్ మధుసూదన్ మరియు ఏ ఎల్ పి జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ ఉపసర్పంచ్ కావేటి మల్లేశ్వరి పాండు , ఓసిపి టు పిట్ సెక్రెటరీ బోటుకు కుమార్,ఏఎల్ పి ఫిట్ సెక్రటరీ శంకర్ దయాల్ శర్మ, ఆర్గనైజర్ సెక్రెటరీ విజయ్ కుమార్, పేగ శైలజ, కనుకుంట్ల బానేష్, కల్లేపల్లి లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధం లోపించకుండా ప్రత్యేక చర్యలు

## సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధం లోపించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు తెలిపారు. బుధవారం గ్రామంలో మురికి కాల్వలో డీ షీల్డ్ పనులను పరిశీలించారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని మురికి కాలువల లో పేర్కొనీ పోయిన చెత్తాచెదారాన్ని తాత్కాలిక పారిశుధ్య కార్మికులు తొలగిస్తున్నారు. గత కొన్ని నెలలుగా చెత్తాచెదారం పేర్కొని పోవడంతో మురికి కాలువల నుండి దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు గ్రామంలోని అన్ని మురికి కాలువలలో డీ షీల్టింగ్ పనులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో పారిశుధ్య లోపం లేకుండా చూస్తున్నామని వారు తెలిపారు.

# అనారోగ్య బాధితులను పరామర్శించిన సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు బాధి తులను బుధవారం గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పరామర్శించారు. రత్నాపూర్ గ్రామంలో గల పారిశుద్ధ్య కార్మికుడు బెజ్జాల భూమయ్య, అలాగే రాంనగర్ చెందిన కొమిరే కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

# ఆకట్టుకున్న చిన్నారి కూచిపూడి నృత్యం

## గరికపాటి సభలో సాంస్కృతిక కార్యక్రమాలు

మంథని ప్రభాతవార్త:



గరికపాటి ప్రవచనాలు రెండవరోజు బుధవారం మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పట్టణంలోని వ్యాపారవేత్త కొంతం సత్యనారాయణ కుమారుడు హరిప్రసాద్ ప్రశాంతి కూతురు చిన్నారి ప్రణవి చేసిన కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. గరికపాటి ప్రవచనాలకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా తొలుత సౌందర్యలహరి కార్యక్రమాలలో సామూహికంగా మహిళలు ఆలపించారు. అనంతరం చిన్నారి ప్రణవి చేసిన కూచిపూడి నృత్యం అందరిని ఆకట్టుకుంది.

# కాలేజ్ బస్ కారు ఢీ.. పలువురికి స్వల్ప గాయాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని పొత్తూరు గ్రామములో బుధవారం రోడ్డు ప్రమాదము జరగగా పలువురికి స్వల్ప గాయలైనట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ పేర్కొన్నారు.సిరిసిల్ల పట్ట ణానికి చెందిన రికమల్ల సంతోష్ కుమార్ ఫిర్యాదు మేరకు తన కుటుంబంతో కలిసి బేలోనో వాహనములో సిరిసిల్ల నుండి ఖాసీంపేటలోగల మానసాదేవి ఆలయమునకు వెళుతుండగా పొత్తూరు గ్రామ సమీపములో ఎదురుగా వస్తున్న కాలేజ్ బస్ డీ కొట్టడముతో కారులో ప్రయాణిస్తున్న వారికీ స్వల్ప గాయాలు అయినట్లు ఎస్ఐ తెలిపారు.సంతోష్ ఫిర్యాదు మేరకు కాలేజ్ బస్సు డ్రైవర్ హరీష్ పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# జేఈఈ మెయిన్స్‌లో మంథని విద్యార్థి ప్రతిభ

మంథని ప్రభాతవార్త:



జేఈఈ మెయిన్స్ పరీక్షలు మంథని పట్టణానికి చెందిన సముద్రాల సిద్ధార్థ అత్యంత ప్రతిభ కనభరిచాడు. మంథని పెట్టడానికి చెందిన రేషన్ డీలర్ సముద్రాల సురేష్ కుమారుడు సముద్రాల సిద్ధార్థ హైదరాబాదు లోని చైతన్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కాగా ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్స్‌లో 97.73 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనభరిచారు. జేఈఈ మెయిన్స్ లో టాపర్ గా నిలిచిన సిద్ధార్థ ను మంథని పట్టణానికి చెందిన పలువురు అభినందిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కేంద్రానికి చెందిన పి.ఎం.శ్రీ.ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్‌సిఈఆర్‌టి) నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు జగిత్యాల జిల్లా నుండి బీర్పూర్ మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు ప్రోగ్రెసివ్ థాట్ సైంటిఫిక్ టెంపర్ టు ఎన్హెన్స్ మోరల్ ఎథికల్ వాల్యూస్ ప్రొగెసివ్ త్రో ఏమాంగ్ ద స్టూడెంట్స్ "విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదము ద్వారా నీతి మరియు విలువలను పెంపొందించడం" గురించి పరిశోధన పత్రం సమర్పించగా, ఈ పరిశోధన పత్రం రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్టుగా జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపినట్టు తెలిపారు. ఈనెల 28 న హైదరాబాదులో జాతీయ వైజ్ఞానిక సదస్సులో హాజరై తన పరిశోధనను ప్రదర్శించబోతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో బుధవారం అక్షరభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచి అస నిపర్తి శోభారాణి చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మాదాసు రమా పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఖాదీ స్టోర్ ప్రారంభోత్సవం చేసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో నూతన ఖాదీ స్టోర్ ప్రారంభోత్స వంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి , కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు , మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ . వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## బండపల్లి పాఠశాలకు ప్రథమ బహుమతి

చందుర్తి ప్రభాతవార్త:

జ్తాతీసైన్స్ దినోత్సవ వేడుకను పురస్కరించుకుని బుధవారం చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో మండలంలోని బండపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని దక్కించుకున్నారు. ఈనెల 16న స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులఅసోసియేషన్ ఆధ్వర్యంలో రుద్రంగి, చందుర్తి మండలాల స్కూల్‌కాంప్లెక్స్ పోటీల్లో అత్యంత ప్రతిభను కనబర్చి బండపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతిని, తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి, చందుర్తి పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి అందుకున్నారు, విద్యార్థులకు మండల విద్యాధికారి వినయ్ కుమార్ బహుమతులను ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో బండపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జువ్వాడి అనిల్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. బుధవారం కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్ స్థానిక మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మతాలకతీతంగా ప్రతి పండుగను కలిసికట్టుగా నిర్వహించు కుంటామన్నారు. గ్రామంలో ముస్లింలు, హిందువులు అన్నదమ్ముల కలిసి మెలిసి ఉంటామన్నారు. ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండడంతో వారికి ఈ విందును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం హిందువులు, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపారు.

## రెండవరోజు గరికపాటి

## ఆకట్టుకున్న ప్రవచనాలు

### -ముఖ్యఅతిథిగా హాజరైన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



సహస్ర అవదాని, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు శకుంతలో పాఖ్యానం ప్రవచనం బుధవారం రెండవరోజు పట్టణ ప్రజలను అకట్టుకుంది. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో దార్మిక ప్రచార సంస్థ, అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి 26 వరకు నిర్వహించే గరికపాటి ప్రవచనాలు రెండవ రోజు ప్రవచనాలు వినడానికి మంథని పట్టణం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆసక్తితో విన్నారు. దాదాపు రెండు గంటలపాటు ప్రవచనం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. కాగా రెండవ రోజు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు జడ్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,, నిర్వాహకులు మోహన్ శర్మ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోట పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం ఈరోజు విద్యార్థులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము 2025 26 విద్యా సంవత్స రం ప్రారంభించిన ఎల్కేజీ యూకేజీ తరగతులలో చదువుతున్న 56 మంది విద్యార్థులకు అందజేస్తూ గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు క్రమశిక్షణ ఆటలు పాటలు విజ్ఞాన విహారయాత్రలు వనమహోత్సవం జాతీయ పండుగలు ఎంతో చక్కగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్య ఉచితంగా అందించే ప్రభుత్వ విధానాలకు అనుసరించి గుల్లకోట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం శ్రమించి విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య ఆరోగ్యకరమైన పుష్టికరమైన మధ్యాహ్న భోజనం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్. రమాదేవి ఆర్. మాలతి వి. ప్రశాంత్ ఎం. నరేష్ కుమార్ కే. కృష్ణారెడ్డి పూర్వ ప్రాథమిక విద్యా శిక్షకురాలు శిరీష తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు .

# ధర్మపురి వార్త

## ఉమ్మడి వెల్గటూర్ మండల క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపీడీవో వెంకటప్రసాద్

వెల్గటూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండల క్రికెట్ టోర్నమెంట్ ను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట ప్రసాద్ బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం క్రీడా స్ఫూర్తితో ఆడాలని క్రీడాకారుల కు సూచనలు చేశారు, ఈ టోర్నమెంట్ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు సహకారంతో స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి ఆధ్వర్యంలో జరుగుతుందని నిర్వాహకులు ,తెలిపారు ఈ టోర్నమెంట్లలో గెలిచిన జట్టుకు మొదటి బహుమతి 5000 రెండవ జట్టుకు 3000 బండారి రాజేందర్ అందజేస్తారు. 5000 విలువగల షీల్డ్ మెమెంటోస్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేరుగు నరేష్ గౌడ్ అందజేస్తారు, ఈ క్రికెట్ టోర్నీకి20 జట్లు వచ్చాయని నిర్వాహకులు మడకాపురం రాజేందర్ తెలిపారు.

## పసిపాప మృతిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### టి.ఎం.ఐ.వి రాష్ట్ర నాయకులు చుంచు మల్లేశం

ఎండపల్లి ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరా జాతరలో కుల వివక్ష కారణంగా రెండు నెలల పసిపాప మరణించిన విషియంలో టి.ఎం.ఐ.వి రాష్ట్ర నాయకులు చుంచు మల్లేష్ తీవ్ర ఆగ్రహ వ్యక్తం చేశారు ఈ దారుణనీకి ఒడిగట్టిన నిందుతులపై తక్షణమే హత్య కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు అలాగే రజక కుటుంబనీకి చెందిన చంద్రకళ తన కుటుంబంతో కలిసి మల్లన్న స్వామి దర్శననీకి వెళ్లగా అక్కడి అగ్రకులా లకు చెందిన కొందరు వ్యక్తులు వారిని అడ్డుకోవడం హెయమైన చర్య అని అన్నారు.

## జగిత్యాల హనుమాన్ వాడ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**స్తానిక నాయకులు కౌన్సిలర్ కూతురు శేఖర్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి అంబేద్కర్ విగ్రహం ఎత్తుకెళ్లిన విషయాన్ని తెలుపగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ కి విషయాన్ని తెలిపి విగ్రహాన్ని ఎత్తుకెళ్లివారిని త్వరగా గుర్తించాలని తెలిపారు. వెంటనే స్పందించిన పోలీస్ విభాగం అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని పరిశీలించి అనుమానితులను విచారించి అంబేద్కర్ విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన వారిని గుర్తించి అంబేద్కర్ విగ్రహాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. తక్షణమే స్పందించి పోలీస్ శాఖను అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి స్థానిక వార్డు నాయకులు ప్రజలు అంబేద్కర్ సంఘం సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు



- కలెక్టర్ పమేలా సత్పతి
- ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల( ఆర్ట్స్, కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

# గరికపాటి ప్రవచనాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అనువదించు కోవాలి

◆ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త ;



సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనాలను ప్రతి ఒక్కరు తమ జీవితానికి అనువదించు కోవాలని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో గరికపాటి ప్రవచనాలు స్వయంగా విన్న అనంతరం ఆయన గరికపాటి ని సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గరికపాటి లాంటి సహస్రావధాని మంథని కి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. గరికపాటి చెప్పిన ప్రవచనాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అనువదించు కునే విధంగా ముందుకు సాగాలని మంచి వారు చెప్పిన మాటలు ఎప్పుడు మంచిగానే ఉంటాయని వాటిని సద్వినియోగ పరుచుకునే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా రానున్న ప్రాణహిత నది అంత్య పుష్కరాలకు కాలేశ్వరం కు రావాలని ఆయన గరికపాటి నీ ఆహ్వానించారు. ప్రాణహిత నది అంత్య పుష్కరాలలో గరికపాటి ప్రవచనాలు చెప్పి ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని మంచి మాటలు చెప్పాలని ఆయనే కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, నిర్వాహకులు మోహన్ శర్మ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# పైసలొచ్చిన.. ఇంకిస్తలేరు..!

- పదిహేను నెలలు గడుస్తున్న అందని గౌరవ వేతనం
- ఎదురు చూస్తున్న డాటా ఎంట్రీ ఆపరేటర్లు
- జిల్లాకు రూ. 2 కోట్ల మేర బకాయిలు
- వెంటనే విడుదల చేయాలని వేడుకోలు






**ఉన్నత చదువులు చదువుకొని ఊళ్లలో ఊరికే ఉంటున్నా నిరుద్యోగులకు, పని కల్పిస్తామని ఆశ చూపిన అధికారులు, పని చేయించుకొని పైసల్ ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తున్నారు. 2024 నవంబర్ మాసం లో చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను, డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ వార్డు అధికారులను అందులో భాగస్వాముల్ని చేసింది. ఒక్కొక్కరికి రూ.120 నుంచి రూ.170 వరకు కుటుంబాల చొప్పున 56 అంశాలతో కూడిన సమాచారాన్ని సిబ్బంది సేకరించారు. ఈ సర్వే పూర్తయి పదిహేను నెలలు గడుస్తున్న గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. ఇటీవల ప్రభుత్వం సిబ్బంది గౌరవ వేతనం నిధులు విడుదల చేసిన, ఇవ్వడంలో అధికారులు మినమేషాలు లెక్కిస్తున్నారు.**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

జిల్లాలో 2024 నవంబర్ మాసంలో చేపట్టిన ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసే సిబ్బంది గౌరవ అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం సిబ్బంది గౌరవం గౌరవ వేతనం నిధుల విడుదల చేసినప్పటికీ పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ సర్వేలో 1,531మంది ఎన్యూమరేటర్లు, 150మంది సూపర్వైజర్లుగా విధులు నిర్వర్తించగా, ఒక్కో ఎన్యూమ రేటర్ 120 నుంచి 170 కుటుంబాల వరకు సర్వే చేసి వివరాలను సేకరించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో 1,93,310 కుటుంబాల వివరాలను డేటా ఎంట్రీ చేశారు. ఒక్కో కుటుంబానికి ఎనిమిది పేజీలతో కూడిన సర్వే ఫారంలో 75 రకాల ప్రశ్నలతో ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేశారు. కేవలం 10 నుంచి 18రోజుల్లోనే సర్వే పూర్తి చేసి చేశారు. అంతేకాకుండా రెండో విడుత సైతం సర్వేచేయించారు. ఇప్పటికీ చేసిన సర్వేకు గౌరవ వేతనం ఇవ్వకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

## నిధులున్నా జాప్యమెందుకు..

సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు రూ.10వేలు, సూప ర్వైజర్లకు రూ.12వేలు చెల్లిస్తామని అప్పట్లో ప్రభుత్వం ప్రకటిం చింది. కుటుంబ వివరాలను ఆన్లైన్లో పొందుపర్చిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్కో దరఖాస్తు చొప్పున రూ.25 లు ఇస్తామనడంతో ఆశ తో పనుల్లో చేరారు. జిల్లాలో 1,93,310 కుటుంబాల డేటా ఎంట్రీ కోసం 1,300కు పైగా ఆపరేట్లతో డేటా ఎంట్రీ చేయించారు. కులగణన సర్వేచేసిన వారికి సుమారు రూ. 1.54 కోట్ల మేర గౌరవ వేతనం చెల్లించాల్సి ఉన్నది. సర్వే పూర్తయిన వెంటనే చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇటీవల రాష్ట్రంలో నిధులు విడుదల చేయగా, కొన్ని జిల్లాలో సిబ్బంది కి గౌరవ వేతనం పంపిణి చేయగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంపిణికి నోచుకోవడం లేదు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు అధికారుల తీరు పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, విడుదలైనా పైసల్ వెంటనే పంపిణి చేసి, తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే
- ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని జూనియర్ కలశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి, కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు. పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

# డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



జిల్లాలో డ్రగ్స్ , మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి ఆరోగ్య చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, గంజాయితో కలిగే ఇబ్బందులపై యువత, విద్యార్థులకు ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మునూర్ స్పెషల్ పుష్కర ఘాట్ పైన రివ్యూ

బీర్‌పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కమ్మునూర్ గ్రామంలోని గోదావరి తీర ప్రాంతంలో పుష్కర ఘాటు ఏర్పాట్ల గురించి మండల రెవెన్యూ ఆఫీసులో అధికారులు కలిసి రివ్యూ నిర్వహించారు. మరి కొద్ది రోజులలో రాబోతున్న పుష్కరాలకు పుష్కర ఘాటు ఏర్పాటు చేయటం సౌకర్యాల కల్పన గురించి చర్చించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత, గిరి దావర్ శ్రీనివాస్ఎంపీడీవో భీమేష్, సబ్ ఇన్స్పెక్టర్ రాజు, ఏ ఈ శ్రీనివాస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి , మరియు ఇతర అధికారులతో కలిసి పుష్కర ఘాట్ ఏర్పట్ల గురించి రివ్యూ నిర్వహించినట్టు కమ్మునూర్ గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు లోను కాకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, అధికారులు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు.

# మీసేవ ఆపరేటర్లకు అవగాహన

హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీ సేవ ఆపరేటర్లకు సదరం,యుడిఐడి వెబ్‌సైట్ ద్వారా దివ్యాంగులకు అందించే సేవలపై బుధవారం ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.!!మీసేవ కేంద్రాలలో కొత్తగా 21 రకాల కేటగిరీల సంబంధించి కొత్తగా స్లాట్ బుకింగ్ చేసుకునే విధానంపై ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు.తాత్కాలిక సర్టిఫికేట్లు కలిగిన దివ్యాంగులకు తిరిగి స్లాట్ బుకింగ్ చేయడం పరీక్షల ప్రక్రియను వివరించారు.ఆధార్ ఈకేవైసీ ద్వారా పేరు, పుట్టిన తేదీ,ఇతర వివరాలను సవరించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ గురించి అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ దరఖాస్తుల్లో తలెత్తే ఇబ్బందులను గ్రీవెన్స్ ద్వారా ఎలా పరిష్కరించుకోవాలో అధికారులు వివరించారు. హైదరాబాద్ సదరం విభాగం నుండి అధికారులు జూమ్ ద్వారా పాల్గొని ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మీ సేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని,పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ, డి.పి.యం, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఏ.ఓ,ఆర్.ఎమ్.ఓ ఈ.డి.ఎమ్, అడ్మిన్ అసిస్టెంట్, సదరం డాటా ఎంట్రీ ఆపరేటర్లు కుమార్,మనోజ్, జిల్లావ్యాప్తంగా ఉన్న మీ సేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వధించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి

మంగపేట ఫిబ్రవరి25, ప్రభాతవార్త.



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు, బుధవారం మంగపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న అన్న వీరయ్య కుమారుడు రామకృష్ణ, సంధ్య ల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వధించిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ కార్యక్రమం లో.జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ క్రరీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు లక్కీ వెంకన్న,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మైపతి రచన, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బడిశా ఆదినారాయణ, గద్దల సాయిబాబా, మండల సీనియర్ నాయకులు...పైయ్యావుల బాబురావు,కొమరం సారయ్య,బోనుగు హనుమంతరావు, బసరికాని నాగార్జున, బోనుగు సతీష్,వీర్ల రఘునాథ్ శ్రీను,యాదగిరి, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మను గౌరవించినట్టే చెట్లను గౌరవించాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

కన్నతల్లిని గౌరవించినట్టే చెట్లను గౌరవించి పూజలు చేయాలని తద్వారా ప్రకృతి కూడా మానవ మనుగడకు దోహద పడుతుందని లక్షీ మ్దేవి పేట జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి తిప్పనబోయిన రామకృష్ణ అన్నారు

# జేఎన్టీయుహెచ్ బిజోన్ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త:



జేఎన్టీయుహెచ్ కు అనుబంధంగా ఉన్న బిజోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను బుధవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. బులుసు విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. ఈ నెల 26 నుంచి 12 జట్లతో లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు కళాశాల పూర్వ విద్యార్థులు, రామగుండం క్రికెట్ అసోసియేషన్, సింగరేణి అధికారుల క్రికెటర్లు మరియు కళాశాల యాజమాన్యం ఆర్థిక సహాయం అందజేస్తుందనీ అలాగే ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్శిటీ అనుబంధ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబిఏ, ఎంసిఏ కళాశాలల విద్యార్థులు ఈ టోర్నీలో పాల్గొంటారనీ, బయటి కళాశాల క్రికెట్ జట్లకు ఉచితంగా భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామనీ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ తెలిపారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పరిపాలన అధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు పింగిలి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్ గౌడ్, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త ఏ టూర్ నాగారం ఫిబ్రవరి 25:

నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన మండల కమిటీని బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ , ప్రధాన కార్యదర్శి మల్యాల రామచందర్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షులుగా దడిగల రాము, ఉపాధ్యక్షులుగా దడిగల రాజారాం, ప్రధాన కార్యదర్శిగా దడిగల మహేందర్, కోశాధికారిగా శ్రీరాముల చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా దడిగల రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా దడిగల సమ్మయ్య, దడిగల నారాయణ, దడిగల సత్యం, కమిటీ సభ్యులుగా రవి రమేష్ లక్ష్మణ్ తిరుపతి మల్లికార్జున్, రాకేష్ లను ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ ఆదేశిత లక్ష్యాల సాధనలో ముందుండాలి

బి జయరాజ్,మండల ప్రత్యేక అధికారి

గోవిందరావుపేట ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశిత లక్ష్యాల సాధనలో మండలం ముందు వరుసలో ఉండాలని, మండల ప్రత్యేక అధికారి బి జయరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో బి. జయరాజ్ మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమీక్ష సమావేశము నిర్వహించనైనది. ఈ సమావేశంలో ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు ఈ సమీక్షలో గ్రామపంచాయతీల వారిగా పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్లపై మరియు శానిటేషన్ మరియు రాబోవు వేసవికాలంలో తాగునీటి సమస్యలపై నివారణ చర్యలపై సమీక్షి ంచనైనది మన ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం ప్రభుత్వం ఆదేశించిన లక్ష్యాలపై ముందు వరుసలో ఉండాలని సూచించారు. మరియు ఉపాధి హామీ సిబ్బందితో లేబర్ రిపోర్టులకు సంబంధించి ఇంక్రీజ్ కావాలని ఆదేశించినారు మరియు నర్సరీ పనులు సక్రమంగా చూడాలని ఆదేశించినారు. మరొక వారం గడువిస్తూ వారం లోపల ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిలో ఫైనల్ స్టేజ్ లో ఉన్న ఇండ్లు పూర్తిగా ఫైనల్ పేమెంట్ కు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ సిహెచ్ వరుణ్ కుమార్ ,ఎం ఈ ఓ దివాకర్, ఏఈ హౌసింగ్ ఇషాక్ హుస్సేన్,ఇన్చార్జి ఎపిఓ మనోహర్ లు మరియు పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది టీఏలు ఎఫ్ఏలు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# బయ్యారంలో పోక్సో కేసులో ఆరుగురు రిమాండ్

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 25.

బయ్యారం మండలంలో గత డిసెంబర్ నెలలో ఓ మైనర్ బాలికపై మండలానికి చెందిన వివాహితుడు అత్యాచారానికి పాల్పడగా గర్భం దాల్చడంతో మైనర్ బాలికకు అబార్షన్ చేయించిన ఘటనలో బయ్యారం మండల కేంద్రానికి చెందిన సైదులు బాబు అనే వ్యక్తిపై దీనికి సహకరించిన మహిళపై గతంలో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కేసులో మిగతా ఆరుగురుపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ చేసి గత డిసెంబర్ లో మైనర్ బాలికకు అబార్షన్ చేసిన ఆయుష్ ఆసుపత్రి డాక్టర్ నన్నపనేని అంజన్ కుమార్,సహకరించిన సిబ్బంది సిల్వర్ అరుణ,దున్నపోతుల వెంకటరమణ,ఎల్లంకి మహేష్,లునవత్ నరేష్,విజయ్ లను బుధవారంరిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# సబ్ స్టేషన్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్,ఉపసర్పంచ్

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 25



బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ గుగులోత్ వనిత మంగీలాల్ నాయక్ పర్యవేక్షి ంచారు.గ్రామంలో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి ముందుగానే గ్రహించి గత రెండు సంవత్సరాలుగా పనిచేయని బోర్లని రిపేరు చేయించారు.గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కరెంట్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ,ఇతర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీరు బాటిల్ తో దాడి చేసిన వ్యక్తుల అరెస్ట్ రిమాండ్ కి తరలింపు

మంగపేట ఫిబ్రవరి25, ప్రభాతవార్త

మంగపేట మండలంలలోని కమలాపురం గ్రామానికి చెందిన పర్వతోజు నితిన్(22), పర్వతోజు రాకేష్(26), వీరు మద్యం సేవించి శంకర్ అనే వ్యక్తి పై దాడిచేయడంతో ఏ వారిని అరెస్ట్ చేశారు. వీరు మెకానిక్, బయటి పనులు చేస్తారు. మద్యం సేవించి మాట మాట పెరిగి శంకర్ అనే వ్యక్తిని బాటిల్ తోఇద్దరు పొదవడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి వారి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బుధవారం రిమాండ్ చేయగా ములుగు జెఎఫ్ సీఎం కోర్టు జడ్జి జుడిషియల్ కస్టడీ కి పరకాల జైలుకి పంపడం జరిగింది అని ఎస్ ఐ సూరి తెలిపారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో ఆన్లైన్ అడ్మిషన్స్

ప్రిన్సిపల్ గండు కుమార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో ఆన్లైన్ అప్లికేషన్స్ కొరకై ఈనెల 28 తో గడువు ముగుస్తుందని ప్రిన్సిపల్ గండు కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఆన్లైన్ అప్లికేషన్ల మీద ఉపాధ్యాయులు అవగాహన క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కుమార్ మాట్లాడుతూ, గవర్నమెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఇటీవల మోడల్ స్కూల్ లలో ఉన్నటువంటి ఆరో తరగతికి ఆన్లైన్ పరీక్ష ద్వారా అడ్మిషన్ కోసమే ఒక ప్రకటన విడుదల చేశారు ఈ ప్రకటన గురించి మన మండలంలో ఉన్న చల్వాయి మోడల్ స్కూల్ ఆరో తరగతి లో అడ్మిషన్ పొందడానికి 2026 27 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19 తారీఖున నిర్వహించనున్నారు

# పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

144 సెక్షన్ ఎస్ ఐ తాజుద్దీన్

గోవిందరావుపేట ప్రభాతవార్త.

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనందున మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు 144 సెక్షన్ అమలులో ఉందని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.